తీన్మార్
తెలుగు దినపత్రిక

## సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు వరమా ? శాపమా ?

సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం పారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970-77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. బ్యాటరీ తయారీలో కీలకమైన లిథియమ్ నిల్వలను జమ్మూకాశ్మీర్‌లో ఇటీవల కనుగొన్నట్లు కేంద్ర గనుల శాఖ ప్రకటించింది. 59 లక్షల మెట్రిక్ టన్నుల లిథియం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ అంచనా నిజమైతే ప్రపంచంలోనే అత్యధిక లిథియమ్ నిల్వలున్న దేశాల్లో భారతదేశం రెండో స్థానంలో ఉంటుంది. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్, ఏపీ, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార?ండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణల్లో 51 చోట్ల ఖనిజ నిల్వలను గుర్తించారు. వాటిలో 5 బంగారు గనులు సైతం ఉన్నాయి. అంతేకాకుండా పొటాష్, మాలిబ్డినం వంటి లోహాలను గుర్తించారు. అయితే ఇలాంటి సహజ, ఖనిజ నిక్షేపాలు ఆయా ప్రాంతాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు, భవిష్యత్తుకు వరమా? శాపమా? అనే చర్చ అవసరమవుతున్నది. లిథియమ్ అయినా ఇతర ఖనిజ నిక్షేపాలైనా వాటిని మైనింగ్ చేసి, వెలికి తీయాలంటే ప్రకృతి, పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. నేల, నీరు, గాలి కలుషితమవుతాయి. ఉదాహరణకు ఒక టన్ను లిథియమ్‌ను ఉత్పత్తి చేయడానికి 2.2 మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతుంది. పర్యావరణంపై పడే ప్రభావాన్ని పట్టించుకోకుండా లిథియమ్‌ను వెలికి తీయడానికి ప్రయత్నిస్తే 'జోషి మఠ్' లాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదముంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీల్లో లిథియమ్‌ను వినియోగిస్తున్నారు. దీంతో కర్బన ఉద్గారాలు ఎంతో మేర తగ్గించవచ్చని వాదించే వారూ ఉన్నారు. అయితే లిథియమ్ మైనింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే కర్బన ఉద్గారాలను కూడా మనం తోసిపుచ్చలేం. లాభనష్టాలను బేరీజు వేసుకొని, అన్నింటిని సమతుల్యం చేసి ముందుకు సాగితేనే ఫలితముంటుంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో లిథియమ్ వెలికితీతపై ఇప్పటికే అర్జెంటీనా, బొలీవియా వంటి దేశాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర గనుల శాఖ అంచనా వేసినట్టు జమ్మూకాశ్మీర్‌లో 59 లక్షల టన్నుల లిథియమ్ నిల్వలు ఉండి, పర్యావరణంపై కనీస ప్రభావంతో వాటిని వెలికితీసినా.. అది దేశ ఆర్థిక వ్యవస్థకు, భౌగోళిక పరిస్థితులకు ఏ మేరకు లాభసాటిగా ఉంటుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. చమురు నిల్వలను కనుగొన్నప్పుడు గల్ఫ్ దేశాలు జాక్ పాట్ కొట్టినట్టే భారతదేశ పరిస్థితి ఉండబోతున్నదనే వాదనా ఉన్నది. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే వివిధ దేశాల్లో పెద్ద ఎత్తున సహజ నిక్షేపాలను కనుగొన్నప్పుడు ఆ దేశాలపై పడ్డ ప్రభావాన్ని చూస్తే అనేక ఆసక్తికర విషయాలను మనం గమనించవచ్చు. కొన్ని దేశాలు సానుకూల పరిస్థితులను సృష్టించుకొని అభివృద్ధి దిశలో పయనించగా, సరైన ప్రణాళికలు లేకుండా మరికొన్ని దేశాలు దీర్ఘకాలికంగా అనేక రంగాల్లో వెనకబాటుకు గురయ్యాయి. గతంలో గల్ఫ్ దేశాలతోపాటు నార్వే, ఆస్ట్రేలియా, రువాండా లాంటి దేశాల్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలను కనుగొన్నారు. వీటి వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అదే సమయంలో వీటికి భిన్నమైన ఉదాహరణలు సైతం మనకు కనిపిస్తాయి. సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970-77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. అంతేకాకుండా 1908లో ఇరాన్‌లో ఆయిల్ నిల్వలను కనుగొన్నారు. అక్కడ ఇతర రంగాలు అభివృద్ధి చెందకపోవడం, అక్షరాస్యత అంతంతమాత్రంగానే ఉండడంతో పెట్టుబడులు, మానవ వనరులన్నీ 'ఆయిల్' రంగం వైపు మళ్లాయి. దీంతో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం ఒకే వనరుపై ఆధారపడి నడపాల్సి వచ్చింది. దీంతో మిగిలిన రంగాలు భారీ నష్టాలను చవిచూశాయి. ఎన్నో సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలున్నా అవినీతి, సరైన ప్రణాళిక లేకపోవడంతో కాంగో, జింబాబ్వే లాంటి దేశాలు ఇప్పటికీ పేదరికంలోనే మగ్గుతున్నాయి. గల్ఫ్ దేశాల కరెన్సీ పూర్తి స్థాయిలో పెట్రో ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నది. ఇతర ఎలాంటి వస్తువులను ఆ దేశాలు ఎగుమతి చేయవు. దీంతో 'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులను అవి ఎదుర్కోలేదు. అదే సమయంలో ఆస్ట్రేలియా, నార్వే దేశాలను పరిశీలిస్తే ఖనిజ నిక్షేపాలతోపాటు ఇతర రంగాలపై కూడా దృష్టి సారించాయి. విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో పెద్ద ఎత్తున ఖర్చు చేసి 'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులు రాకుండా తప్పించుకోగలిగాయి. అంతేకాకుండా సౌది, దుబాయి, యుఎఇ వంటి దేశాలు తమ ప్రాంతాలను టూరిస్ట్ హబ్ లుగా మార్చి తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నా యి.ఎంత పెద్ద ఎత్తున సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు దొరికినా..పూర్తి స్థాయిలో వాటిపై ఆధారపడకపోవడమే మంచిది. ఆనిక్షేపాల వద్ద ఒకరిద్దరు వ్యాపారులు మాత్రమే లాభపడేలా కాకుం డాసరైన ప్రణాళికలు రూపొందించి ప్రజలందరికీ లాభం జరిగేలా చర్యలు చేపట్టాలి. ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి లాభాలను విద్య, మౌలికసదు పాయాల కల్పనలో ఖర్చు చేయాలి.

# మానసిక ఆరోగ్యం తోనే విజయాలు సాధిస్తాం

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.మారుతీ దేవి








భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ స్టాన్ ఫోర్డ్ మహిళా డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం "ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా మానసిక ఆరోగ్యము మరియు మానసిక ఆరోగ్య చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు కె.మారుతీ దేవి మాట్లాడుతూ మానసికంగా బలంగా ఉన్నట్లయితే చదువులోనూ, చేసే విధులలోనూ వత్తిడి లేకుండా జీవితంలో రాణించగలుగుతామని, ఆరోగ్యంగా ఉంటామని ఆమె అన్నారు. ప్రతీ విషయంపట్ల ఒత్తిడి పెంచుకోకుండా తగిన విధంగా సమస్యలను అవగాహనతో పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు పరీక్షా సమయంలో అధిక ఒత్తిడికి గురై పరీక్షలలో సరిగ్గా రాయలేకుండా ఉత్తీర్ణత సాధించలేకపోతున్నారని ఆమె అన్నారు. మానసిక ఆరోగ్య చట్టం యొక్క పరిధులను, చట్టం చూపించిన విధులు, బాధ్యతలను విద్యార్థులకు వివరించారు. భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె. మురళీమోహన్ మాట్లాడుతూ మానసిక వికలాంగులపై మరియు మానసిక వ్యాదితో బాధపడుతున్న, బలహీనులైన వారిని చూచి హేళన చేయరాదని, వీలైతే వారిని ఆసుపత్రికి తరలించాలని, సరియైన వైద్య సదుపాయాన్ని కల్పించాలని ఆయన కోరారు. విద్యార్థి దశలోనే మానసిక రుగ్మతలకు లోనైన వారు,తగిన చికిత్స తీసుకోవాలని, తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన కోరారు. డాక్టర్ మురళి మాట్లాడుతూ ఏదేని మానసిక రుగ్మతలు, మానసిక సమస్యలు ఉన్నట్లయితే తక్షణ వైద్య సాయానికై జిల్లా ఆసుపత్రిని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14416 ని సంప్రదించాలని ఆయన కోరారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో వేగవంతమైనటువంటి జీవన గమనంలో ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతతతో ఆలోచించి తమ సమస్యలను జయించాలని, మానసిక సమస్యకు పరిష్కారాన్ని చూసుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు మానసిక ప్రశాంతతను కోల్పోకూడదని తెలిపారు. స్టాన్ఫోర్డ్ మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థలు ద్వారా ఎంతోమంది విద్యార్థులను, మనోధైర్యం కల్గిస్తూ, వారిని ఉపాధ్యాయులుగా, ఉత్తమ పౌరులుగా తయారు చేశామని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఇతర సామాజిక అంశాలపై చైతన్యం కల్గిస్తూ, విజ్ఞాన అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ న్యాయవాదులు సరగడ జైపాల్, జి.శంకర్, ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది బాబురావు, కుమారి వెన్నెల, హెచ్ఆర్డి వరప్రసాద్, పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్, ప్రిన్సిపాల్స్ ఎండి జహంగీర్ అలీ, వెంకట్ రెడ్డి, పాండు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ

### - యువత భవిష్యత్ కోసమే పోటీ అని ప్రకటన
### - జనసేన పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు



పెబ్బేరు, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): మండలంలోని పాతపల్లి గ్రామంలో జనసేన పార్టీ గ్రామ సమావేశం జరుపుకొని, పార్టీ సిద్ధాంతాలతో మమేకమైన గ్రామంలోని కొందరు యువకులను పార్టీలోకి జాయిన్ చేసుకోవడం జరిగిందని, వనపర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముకుంద నాయుడు తెలిపారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థకు జనసేన పార్టీ సరైన ప్రత్యామ్నాయం అని పార్టీ భావజాలం నచ్చి పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలతో కలిసి నడవటానికి యువత రాజకీయాల్లోకి రావాలి అనే ఆలోచన విధానముతో జనసేనతో కలిసి నడవడానికి సిద్ధ పడుతున్నారని ఇదే అసలైన మార్పుకు నిదర్శనమని పేర్కొన్నారు. యువత మాత్రమే కాకుండా ప్రస్తుత తరం మొత్తం జీరో బడ్జెట్ పాలిటిక్స్ వైపు అడుగులు వేస్తూ సామాన్యుడు సైతం ప్రజాసేవ చేసుకునే విధంగా నీతివంతమైన రాజకీయాలకై ఎదురు చూస్తున్నారని తెలిపారు. గ్రామంలోని పార్టీ క్రియాశీలక సభ్యులకు కిట్ల పంపిణీ చేయడం జరిగిందనీ, వారికి 5 లక్షల ప్రమాధ భీమా, 50 వేల మెడికల్ ఇన్సూరెన్స్ వుంటుందని, పార్టీ కార్యకర్త సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్న పార్టీ ప్రజలకు ఏ సమస్యా లేకుండా చేయడానికి మొదటి అడుగు వేసే పార్టీ జనసేన అని, రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీకి బలంగా పనిచేస్తూ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను చేరువగా బలోపేతం చేసుకోవాలని తెలియజేస్తూ గ్రామ యువ నాయకులు పార్టీ మండల కమిటీ సెక్రటరీ ఎమ్.రవి కుమార్ అధ్యక్షతన పాతపల్లి గ్రామ కమిటీ నియామకం చేసి యువత రాజకీయ ఆవశ్యకతను వివరించడమైనది అని ముకుంద నాయుడు తెలిపారు. గ్రామ కమిటీ సభ్యులుగా అధ్యక్షుడు కావలి ఉషాన్, ఉపాధ్యక్షులు బి. చిరంజీవి, ఎండీ మహబూబ్, ప్రధాన కార్యదర్శిగా వై.శివ నాయుడు, సెక్రటరీ కె. నరేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.చిన్న, ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీగా పి. హరిశంకర్, ఎమ్.చందు, యూత్ అధ్యక్షులు టి.కిరణ్ నాయుడు, యూత్ ఉపాధ్యక్షుడు ఆర్.విష్ణు, యూత్ ప్రధాన కార్యదర్శిగా ఆర్. బన్నీ, కమిటి కార్యవర్గ సభ్యులుగా పి.చంటి, ఎమ్.చిన్న ఉషన్న, ఎమ్. దస్తగిరి, వినోద్ లను నియమించినట్టు పేర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పేద మత్స్యశాఖ సభ్యుల అభ్యర్ధన




నేరేడుచర్ల, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె ఊర చెరువు యందు ప్రభుత్వం వారి ద్వారా చేప పిల్లలను పంపిణీ చేయగా చెరవు యందు సొసైటీ సభ్యులు చేపల వదిలారు. ఈ సందర్భంగా సొసైటీ బాధ్యులు ఇంజమూరి వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా చేప పిల్లలను సప్లయ్ చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సూర్యాపేట జిల్లా కలెక్టర్ మా చెరువు యందు కొంత నీరు ఉన్నాయని ప్రస్తుతం సాగర్ కాలువ వస్తున్నందున చెరువు నింపుటకు నేరుగా కాలువ లేనందున మాఊర చెరవుపై మేడారం, కల్లూరు రెండు గ్రామాల చెరువులు గలవనీ అట్టి చెరువుల ద్వారా మాకు నీరు పారుదల జరుగునని చెరవు నిండుటకు ఈ మార్గంగా అవకాశం కల్పించిన యెడల చేప పిల్లలు చనిపోకుండా ఉండుననీ లేనిచో మీరు సహాయం చేసిన చేపపిల్లలు చనిపోయి తీవ్రంగా నష్టపోయెదమనీ, మాబాదను గమనించి సాగర్ నీటి ద్వారా చెరువు నింపి పేద మత్స్య కార కుటుంబాల వారిని ఆదుకోవాలని కోరారు. అలాగే మా చెరువు చుట్టూ గల రైతులు మరియు ప్రస్తుత ప్రజాప్రతినిధులు కూడా వారికి గల పలుకుబడితో జెసిబీ లతో, ప్రొక్లెయిన్ లతో ఆక్రమిస్తున్న సమయంలో నేరుగా పట్టుకొని రెవెన్యూ అధికారులకు, ఇరిగేషన్ అధికారులకు , తెలిజేశామని అట్టి విషయమై విచారణ చేపట్టాలనీ చెరువు విస్తీర్ణాన్ని సర్వే చేయించి హద్దులు నిర్ధారించాలని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సొసైటీ తరుపున ఇంజమూరి వెంకటయ్య చెరువు వద్ధనుండే వేడుకున్నారు. ఈకార్యక్రమంలో యడవెల్లి వెంకటకృష్ణ, సిరికొండ నాగయ్య, సిరికొండ మట్టయ్య, యామగాని లచ్చయ్య, గుడుగుంట్ల లింగయ్య, యామగాని లచ్చయ్య, యామగాని నర్సయ్య, యడవెల్లి రాములు యామగాని సతీష్, యడవల్లి సైదులు, సిద్దపంగ సోమయ్య, ఇంజమూరి హరీష్, వలదాసు వేణు, యామగాని వెంకన్న, యడవెల్లి సుదాకర్, యడవెల్లి శ్రీను, నాయిని వెంకటయ్య, నర్సయ్య, సిరికొండ మధు, యడవెల్లి కిరణ్, ఆవుల బిక్షం, నాయిని బాలకృష్ణ, యామగాని నరేష్, వలదాసు చిన వెంకటి, సిద్దపంగ వెంకటేశ్వర్లు, పాలారపు సైదులు, రాచూరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.


# బీఎస్పీ నుండి విద్యార్థి నేత మంద నరేష్ కి టికెట్ కేటాయించాలి

### బీఎస్పీ చీఫ్ కు వినతి పత్రం అందజేసిన ఏబీఎస్ఏఫ్ నాయకులు



హన్మకొండ, అక్టోబర్ 10 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు ఏబిఎస్ఏఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ కి బీఎస్పీ నుండి భూపాలపల్లి లేదా పరకాల ఏమ్మెల్యే టికెట్ కేటాయించాలని ఏ బీఎస్ఏఫ్ నాయకులు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఏబీఎస్ఏఫ్ నాయకులు మాట్లాడుతూ నిరంతరం కాకతీయ యూనివర్సిటీ నుండి విద్యార్థుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న ఏబీఎస్ఏఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంద నరేష్ కి ఏమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ప్రవీణ్ కుమార్ ని కోరారు. తెలంగాణా ఉద్యమాన్ని పరకాల భూపాలపల్లి నుండి ఉదృతం చేసి అనేక పోరాటాలు చేసారని తెలంగాణా ఉద్యమ సమయంలో కేసులపాలైనా.. ఏరోజు వెనకడుగు వేయకుండా విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని ముందుకు నడుపాడని తెలిపారు. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏబీఎస్ఏఫ్ నీలి జెండాను పట్టుకొని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూనే అంబేద్కర్, ఫూలే, కాన్షిరాం, సావిత్రి బాయ్ పూలే ఆశయాసాధనకై పోరాటం చేస్తున్న కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మంద నరేష్ కి పరకాల లేదా భూపాలపల్లి నుండి ఏమ్మెల్యే టికెట్ కేటాయిస్తే బీఎస్పీ పార్టీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉండి బీఎస్పీ పార్టీ కోసం పని చేస్తామని అన్నారు.

# రాజకీయ నాయకుల విగ్రహాలను ముసుగులు



పాలేరు, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ రావడంతో కొడ్ నిబంధనలు అమలుకు అధికారులు చర్యలు చేపట్టారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో పంచాయితీ సెక్రటరీ నరేష్ దగ్గర ఉండి గ్రామ పంచాయితీ సిబ్బందితో విగ్రహాలకు ముసుగులు తొడిగిస్తున్నాడు. అలాగే వాల్ పోస్టర్స్, వాల్ రైటింగ్స్ కూడా చెరిపి వేపిస్తున్నారు.

# కీలక నేతలంతా కాంగ్రెస్ లోనే చేరుతున్న వైనం



### - జవహర్ నగర్ లో మారుతున్న రాజకీయ పరిణామాలు

జవహర్ నగర్, అక్టోబర్ 10 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ముఖచిత్రం వేగంగా మారుతున్నాయి. టిఆర్ఎస్ సీనియర్ నేత )మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కార్పొరేటర్ నిహారిక కాంగ్రెస్ లోకి రావడం వల్ల కాంగ్రెస్ లో వలసలు జోరందుకున్నాయి, శంకర్ గౌడ్ బీసీ సామాజిక వర్గానికి చెందినవారు కాగా కార్పొరేషన్ లో అత్యధిక ఓటు బ్యాంకు ఉండటంవల్ల చాలామంది బీసీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ లో చేరడం వల్ల బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బగా ఇక్కడి స్థానికులు, రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మృతుని కుటుంబానికి గొంగిడి ఫౌండేషన్ వారి ఆర్థిక సాయం



రాజపేట, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో శ్రీరాముల మైసయ్య మంగళవారం అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని గొంగిడి ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్ర గోకుల జశ్వంత్, సంధిల భాస్కర్ గౌడ్, గుర్రం నరసింహులు, రేగు సిద్ధులు, కూతురు లింగం, చింతల దాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం గడ్డపై నీలి జెండా ఎగరేస్తాం

## - ఇబ్రహీంపట్నం బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10 (తీన్మార్ న్యూస్): బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అబ్దుల్లాపూర్ మెట్ మండలం, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రములో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఈసి మెంబర్ గ్యార జగన్, జిల్లా ఇంఛార్జి పల్లాటి రాములు, అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్, అసెంబ్లీ కార్యదర్శి యంజాల ప్రహ్లాద్ పాల్గొని వచ్చే ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం గడ్డపై నీలి జెండాను ఎగరవేసే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అబ్దుల్లాపూర్ మెట్ మండల నూతన కమిటీ నీ అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్ నూతనంగా ఎన్నికైన నాయకులకూ నియామక పత్రాన్ని అందజేశారు. అబ్దుల్లాపూర్ మెట్ మండల నూతన కమిటీ అధ్యక్షులు గా చిత్రం కృష్ణ, ఉపాధ్యక్షులు గా పచ్చుల జంగయ్య, ప్రధాన కార్యదర్శి గా బంగారి మైసయ్య ని నియమించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అబ్దుల్లాపూర్ మెట్ మండలం నుండి బారీ మెజారిటితో బిఎస్పి అభ్యర్థిని గెలిపించేందుకు శక్తికి మించి పని, చేస్తున్నామని తెలుపుతూ, నూతన కమిటీ నీ ఎన్నుకున్న అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్ కి, కార్యదర్శి యంజాల ప్రహ్లాద్ కి, జిల్లా కమిటీకి అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ



యొక్క కార్యక్రమంలో పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు నల్ల పరమేష్, కార్యదర్శి గట్టు నర్సింహా, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు వద్దిగళ్ళ బాబు, ఉపాధ్యక్షులు, మేతరి కుమార్, కార్యదర్శి బూతం రమణ, జంతుక సైదులు, కోశాధికారి పట్నం రమేష్, కురుమ రాజు, మురళీ, బంగారి బాలకృష్ణ, కడారి సుధాకర్, యేసు, శ్రీహరీ, బంటి, శివ, శివప్రసాద్, యేమ్మే శివశంకర్, కందికంటి నవీన్, దొడ్ల ప్రేమ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

## - టిపిసిసి సభ్యులు ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్ రెడ్డి
## - అధికారంలోకి రాగానే 6 కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): ప్రజలు, రైతులు, కార్మికులు అన్నివర్గాల సమస్యలు పరిష్కరించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్, బీజేపీ లపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదు అని, స్థానిక ఎమ్మెల్యే పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. పేదలకు ఇల్లు ఇవ్వడంలో ఫెయిల్ అయ్యారు. పేదలకు ఇండ్లు ఇచ్చాకే ఓట్లు అడగాలని అన్నారు. బీసీ లోన్లు ఇవ్వడం లో కూడా పూర్తిగా విఫలం అయ్యారని, నియోజకవర్గం లో ఎన్ని దళిత బందు వచ్చాయి ఎంత మందికి ఇచ్చారు. బిఆర్ఎస్ నాయకులకే ప్రభుత్వ సంక్షేమ పథకలు ఇచ్చారని అన్నారు. కేంద్రం ఇచ్చే మధ్యాహ్నం పథకం కూడా సరిగా పెట్టడం లేదు అని ఇంకా టిఫిన్ పథకం ఎవరికోసం, ఉన్న పథకాలు అమలు చేస్తే చాలు అన్నారు. సదరం క్యాంపు వల్ల చాలా మంది ఇబ్బంది పడ్తున్నారని ఎత్తి వేయాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలు మహాలక్ష్మి, మహిళలకు ప్రతి నెల రూ.2,500, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15,000, వ్యవసాయ కూలీలకు రూ.12,000, వరి పంటకు రూ.500 బోనస్, గృహ జ్యోతి, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం



రూ.5 లక్షలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం, b యువ వికాసం, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషన్ స్కూల్స్, చేయూత రూ.4,000 నెలవారీ పింఛను, రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా మొదలయినటువంటి పథకాలను అమలు చేస్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో యాచారం కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ దండెం రాంరెడ్డి, ఈర్లపల్లి వెంకట్ రెడ్డి, ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ ఆధారిత వ్యవసాయానికి వ్యవసాయ అధికారుల సూచనలు

## పరిస్థితులపై రైతులకు అవగాహన పెంచుతున్న ఏఓ ముంజ మహేష్



మహాదేవ్ పూర్, అక్టోబర్ 10 (తీన్మార్ న్యూస్): మిరప సాగుకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మిరప తోటల్లో స్క్లీరోషియల్ ఎండు తెగులు గమనించడమైనదిగా, నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా. లేదా కార్బండిజమ్ ం మాంకోజెబ్ 2 గ్రా. లేదా టెబ్యుకొనజోల్ 1 మి.లీ. లేదా అజాక్సీస్ట్రోబిన్ 1 మి.లీ. లేదా ప్రొపికొనజోల్ 1 మి.లీ. ఒక లీటర్ నీటికి చొప్పున కలిపి 4-5 రోజుల తరువాత మందు మార్చి మార్చి మొక్క మొదళ్ళను తడపాలని మండలం వ్యవసాయ



అధికారి ముంజ మహేష్ సూచించారు.

**ప్రత్తి:**
ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వర్షం లేని కారణం చేత, పగటి ఉష్ణోగ్రతలలో వ్యత్యాసం వలన ప్రత్తిలో తెల్లదోమ, మరియు పచ్చ దోమ ఉద్రితిని గమనించడం జరిగింది. ఇందుకు గాను రైతులు తెళ్ళదోమ నివారణకు అసిటమెప్రిడ్ 3గ్రాములు లీటర్ నేటికీ పైరిప్రిగ్సినజోల్ 200 గ్రాములు ఎకరానికి దయాఫెంతురాన్ 250 గ్రాములు ఎకరానికి, ఫ్లోనికామైడ్ 200 గ్రాములు ఎకరానికి సరిపడా ఆకులు తాడిచే విధముగా మార్చి మార్చి పిచికారి చేయాలి, బయో మందులు వాడకూడదని మహేష్ రైతులకు సూచించారు.

# బొందుగుల, లక్ష్మక్క పల్లి లలో మహేంద్ర యువసేన కమిటీల ఏర్పాటు

రాజాపేట, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): మండలంలోని బొందుగుల, లక్ష్మక్క పల్లి గ్రామాలలో మహేంద్ర యువసేన మండల అధ్యక్షులు బిల్లాకురు రాజు ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో మహేంద్ర యువసేన గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా బోయిన సంపత్ ఉపాధ్యక్షులు శనిగారం కరుణాకర్, సెక్రెటరీ జనరల్ గొల్లూరి అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిలు బాల్ద శ్రీశైలం, రాజమైన మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కాలూరి వెంకటేష్, కార్యదర్శి ముక్కా ప్రశాంత్, కోశాధికారి నర్మెట్ట సంపత్, కార్యవర్గ సభ్యులు బాల్ద చిన్నబాబు, బోయిన ప్రశాంత్, బసవరాజు కనకరాజు, బోదాస్ అశోక్ లు గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్ల నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఇప్పసిద్ధులు, ఉప సర్పంచ్ బాలబ్రహ్మం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము పాండు, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్ట శంకర్, యువజన విభాగం అధ్యక్షులు బసవరాజు రమేష్, మహేంద్ర విషయ పట్టణ అధ్యక్షులు సిరిపంగ మహేష్, టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. లక్ష్మక్క పల్లి గ్రామంలో మహేంద్ర యువసేన మండల అధ్యక్షులు బిల్లకుదురు రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు గిరిరాజు మహేష్, ఆధ్వర్యంలో మహేంద్రా యువసేన గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు.



ఇందులో భాగంగా అధ్యక్షులు ఇంజ బాలరాజు, ఉపాధ్యక్షులు ఇండ్ల ప్రభాకర్, సెక్రెటరీ జనరల్ ఇంజ సాయికుమార్, ప్రధాన కార్యదర్శి గిరిరాజు సురేష్, కార్యదర్శి ఇంజ శ్రీకాంత్, కార్యదర్శి ఇండ్ల బాలరాజు, కోశాధికారి ఇండ్ల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసు, కనకరాజు, శ్రవణ్ కుమార్, సతీష్, బాల సాయిలు, ప్రశాంత్ గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంజా లక్ష్మి లక్ష్మయ్య, మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షులు సిరిపంగ మహేష్, బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ ప్రచారం చేస్తున్న మాధవి రెడ్డి అనుచరులు





పాలేరు, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఆదేశాలతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి అనుచరులు పాలేరు నియోజకవర్గం వ్యాప్తంగా గడప గడపకు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగం గా కూసుమంచి మండలం, గుడిసెతండాలో గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ ఆరు హామీల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు ములుకూరి మధుసూదన్ రెడ్డి, గ్రామ నాయకులతో కలిసి గడప గడప కు వెళ్లి కాంగ్రెస్ ఆరు హామీలను వివరించి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చే లా ఆశీర్వాదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యాక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కిషన్, మాజీ సర్పంచ్ గుగులోత్ సక్కు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ బాబు నాయక్, ఉపసర్పంచ్ తేజవత్ బాబు, తేజవత్ ఇమ్రాన్, శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తేజవత్ లోకా, దారావత్ దేవోజీ, దారావత్ రవి, దారావత్ గంగమ్మ, దారావత్ కమల దారావత్ హనుమంతరావు, బత్తుల అంజయ్య, దండుగుల నర్సయ్య, కూసుమంచి మండల ఎస్సి సెల్ నాయకుడు ఊళ్ళోజు తిరుమలేష్, యువజన కాంగ్రెస్ నాయకుడు ఎల్లావుల రవి గ్రామప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
## - నోడల్ టీమ్ అధికారులను ఆదేశం



భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు సంబంధించిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్, వీడియో సర్వెలెన్స్, వీడియో వ్యూయింగ్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్, అకౌంటింగ్ టీమ్, ఎంసిఎంసి, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ తదితర టీముల అధికారులకు ఎన్నికల విధుల పట్ల జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరికి ఎన్నికలలో పాల్గొనేందుకు సమాన అవకాశాలు కల్పించేందుకు భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రవేశపెట్టిందని, దీనిని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేసేందుకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ప్రతి సెక్టార్ అధికారికి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలకు వారికి కేటాయించిన విధులు, నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే సమయంలో ముందస్తుగా ఆధారాలు సేకరించాలని, రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని





తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ప్రజల నుంచి 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి- విజల్ యాప్ ద్వారా ఫిర్యాదులు వస్తాయని, వాటికి నిర్దేశిత సమయంలో వెంటనే స్పందించాలని అన్నారు. సి - విజల్ యాప్ లో వచ్చిన ఫిర్యాదులను 100 నిమిషాల గడువు లోపు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలపై అవకాశం అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, భువనగిరి ఆర్డీవో అమరేందర్, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, ఎన్నికల విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నాగటి నారాయణ ఆశయాలను సాధిస్తాం

రామన్నపేట, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): అగ్రశ్రేణి నాయకుడు, తొలితరం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన ఉద్యమకర్త నాగటి నారాయణ సేవలు ఉపాధ్యాయ లోకం మరువలేదని, ఆయన ఆశయాలను సాధిస్తామని, వారి ప్రధమ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయు ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. చక్కని విషయపరిజ్ఞానం, పరిపూర్ణమైన నాయకత్వ లక్షణాలున్న గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. రామన్నపేట మండల వనరుల కేంద్రం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్, ఉపాధ్యాయులు జానయ్య, విజయ్ రెడ్డి, ఎంఆర్సి సిబ్బంది భిక్షం, విజయ్, తదితరులు పాల్గొన్నారు.




# రాయల నాగేశ్వరరావును కలిసిన కాంగ్రెస్ నాయకులు



పాలేరు, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): ఢిల్లీ పర్యటన ముగించుకొని వచ్చిన టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ను పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అయితే ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే నియోజకవర్గంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పాలేరు కాంగ్రెస్ సీటు ఆశిస్తున్న వారిలో రాయల నాగేశ్వరరావు కూడా ఉన్న సమయంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు ప్రాధాన్యతను సంతరించుకుంది. కలిసిన వారిలో కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకుడు మంకిన వాసు, యడవల్లి రాంరెడ్డి, సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, సర్పంచ్ కేతినేని వేణు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జర్రిపోతుల అంజనీ, బత్తుల రమేష్, యడవల్లి నాగరాజు, తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

రాజాపేట, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): మండలంలోని కాల్వపల్లి గ్రామంలో ఎండి.ఫాతిమా బేగం మంగళవారం అనారోగ్యంతో మరణించగా దహన సంస్కారం కోసం మంగళవారం ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఇంజ నరేష్ ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కళ్లెంపాడు, శ్రీరాములు, ఇంజ స్టీవేన్, సోనీ, మాజీ ఉప సర్పంచ్ ఇంజ కృష్ణ, చేర్యాల నాగయ్య, ఇంజ దాస్, కళ్లెం ఆంజనేయులు, ఇంజ బాబు, గడమీదీ శ్రీను, కాకల్ల స్వామి, చేర్యాల సుగుణ, కాలపల్లి గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు ఇంజ రాజు, కళ్ళెం రాజు గౌడ్, కళ్లెం వెంకటేష్ గౌడ్, కళ్లెం బంటి గౌడ్, కళ్లెం చందు గౌడ్, చేర్యాల అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు .



# బిఆర్ఎస్ బూత్ కమిటీల నియామకం





రాజాపేట, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బూత్ కమిటీలను నియమించారు. పారుపల్లి, బొందుగుల, సోమారం, లక్ష్మక్క పల్లి, దూది వెంకటాపురం, రాజాపేట, బసంతాపురం, కాల్వ పల్లి, రఘునాథపురం, చల్లూరు, రేణికుంట గ్రామాలలో బూత్ కమిటీలను నియమిస్తున్నట్లు మండల అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ సంధిలా భాస్కర్ గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, గుర్రం నరసింహులు, రేగు సిద్ధులు, ఎర్ర గోగుల రాజు, భూపతి బాలరాజు, బిఆర్ఎస్ కార్యకర్తలు, పలు గ్రామాల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హైవే కనెక్టివిటీ రోడ్ కు మరమ్మత్తులు



పాలేరు, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): లింగారంతండా గ్రామానికి నేషన్ హైవేకి కలుపుతూ వెళ్ళే లింక్ రోడ్ దగ్గర ఓ రైతు సంబందించిన పైపులు పగిలిపోవడంతో హైవే పనులను రైతు అడ్డగించడంతో రోడ్ నిర్మాణ పనులు ఆగిపోయాయి.

రోడ్ మరమ్మత్తు గురైన విషయం గ్రామస్తులు పాలేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే కందాళ స్పందించి సమస్యను పరిష్కరించి గ్రామానికి హైవే కి కనెక్టివిటీ రోడ్డుకు మరమత్తులు చేపించారు. సమస్య పరిష్కారంతో గ్రామ సర్పంచ్ బానోత్ నాగేశ్వరరావు, వార్డ్ నెంబర్ వడిత్యా బాలకృష్ణ, గ్రామస్తులు కందాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏరువాక శాస్త్రవేత్తల బృందం పర్యటన



రాజాపేట, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): మండలంలోని జాల గ్రామంలో వ్యవసాయ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు పొలాలను సందర్శించారు. పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, ఏరువాక శాస్త్రవేత్త మధు శేఖర్, ఏఈఓ లు అంజయ్య, నారాయణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అటకెక్కిన ఈ-పాలన

ఆదిలాబాద్: పాలనలో పారదర్శకత, జవాబుదారీతనంతో పాటు సేవల్లో వేగాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ-పంచాయతీకి శ్రీకారం చుట్టింది. పంచాయతీల ద్వారానే పౌర సేవలు అందించాలని ఇందుకోసం 2015 జనవరిలో పంపిణీ చేసిన కంప్యూటర్లు వృథాగా మారాయి. ఈ-సేవలు ప్రారంభించి ఏడేళ్లు గడిచినా అందిన సేవలు మాత్రం అంతంతమాత్రమే. టీఫైబర్ ద్వారా పంచాయతీల్లో అంతర్జాల సౌకర్యం కల్పించినా పర్యవేక్షణ కొరవడి లక్ష్యం నీరుగారుతోంది. ఈ - పాలన అమలుకు పంచాయతీ భవనాలకు అంతర్జాల సదుపాయం లేదని ఇన్నాళ్లూ దాటవేస్తూ వచ్చిన అధికారులు ఇప్పుడు అది అందుబాటులోకి వచ్చినా తగిన చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా వ్యాప్తంగా 468 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో 60 శాతం పంచాయతీ భవనాలకు తెలంగాణ ఫైబర్ నెట్ సంస్థ భూభాగం గుండా ఓఎఫ్‌సీ లైన్ వేసి అంతర్జాల సదుపాయం కల్పించింది. పంచాయతీ భవనాల్లో సర్వర్ ప్యానల్ బాక్సులు, భవనాలపై సోలార్ ఎనర్జీ పాయింట్లను ఏర్పాటు చేసింది. 321 పంచాయతీల్లో అంతర్జాల సదుపాయం అందుబాటులోకి వచ్చింది. మిగిలిన పంచాయతీలు ఏజెన్సీ, అటవీ ప్రాంతాల్లో ఉండటంతో అటవీశాఖ అనుమతులు రావాల్సి ఉందని, అవి వచ్చాక ఆయా పంచాయతీల్లో అంతర్జాల సేవలు అందుబాటులోకి తెస్తామని టీఫైబర్ నెట్ సంస్థ డీఈఈ భరత్ తెలిపారు. అంతర్జాల సేవలు అందుబాటులో ఉన్నా పంచాయతీల్లో ఈ-పాలన' సేవలు ప్రారంభించడం లేదు. ఏ చిన్న పని అయినా మండల కార్యాలయాలకే పరుగు పెట్టాల్సిన పరిస్థితి వస్తోంది. ప్రభుత్వం సరఫరా చేసిన కంప్యూటర్లు కొన్నిచోట్ల కనిపించడం లేదు. ఉన్నచోట మూలనపడి ఉన్నాయి. ఒక్కో పంచాయతీకి ఒక కంప్యూటర్, స్కానర్, ప్రింటర్ తదితర సామగ్రిని పంపిణీ చేశారు. గత సర్పంచులు తమకు కంప్యూటర్లు అప్పగించలేదని ప్రస్తుత సర్పంచులు పేర్కొంటున్నారు. కొన్ని పంచాయతీ భవనాల్లో కంప్యూటర్లు ఉన్నా పని చేయడం లేదు. మరికొన్ని పంచాయతీల్లో



గతంలో ఇచ్చిన కంప్యూటర్లను ప్రస్తుత సర్పంచులు, కార్యదర్శులు తమ ఇళ్లకు తీసుకెళ్లి సొంత అవసరాలకు వినియోగిస్తున్నారు. అంతర్జాల సదుపాయం కల్పించిన పంచాయతీ భవనాల్లో కంప్యూటర్లు ఉండి చెడిపోయి ఉంటే వాటికి మరమ్మతులు చేయించి ఈ-పాలన అమలుకు పంచాయతీ కార్యదర్శులు కృషి చేయవచ్చు. ఆ ప్రయత్నమూ జరగటం లేదు. ఉన్నతాధికారులు ప్రశ్నించడం లేదు. ఇది డోప్టాల పంచాయతీ కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్. 2015లో పంపిణీ చేయగా.. ఇన్నాళ్లూ అంతర్జాలం సౌకర్యం లేక పెట్టిన చోట వృథాగా ఉన్నాయి. జిల్లాలోని చాలా పంచాయతీల్లో పెట్టిన చోటే తుప్పుపట్టాయి. పంచాయతీలో గతంలో పంపిణీ చేసిన కంప్యూటర్లకు అంతర్జాల సేవలు లేక మూలనపడ్డాయి. చాలా చోట్ల మరమ్మతుకు వచ్చి పనికిరాకుండా పోయాయి. వీటి కోసం ప్రత్యేకంగా కొత్తగా నిధులంటూ ఏమీ రావడం లేదు. కంప్యూటర్లు ఉన్న చోట పంచాయతీలే మరమ్మతులు చేయించుకుని వినియోగంలోకి తీసుకురావాలి. ఇంకా కొన్ని పంచాయతీల్లో అంతర్జాల సేవలు ప్రారంభం కావాల్సి ఉంది.

# గిట్టుబాటు ధర కోసం రైతుల కొత్త పంథా

జగిత్యాల :ఆరుగాలం కష్టించి పండించిన పంట ఉత్పత్తుల విక్రయంలో రైతులు తమ పంథాను క్రమంగా మార్చుకుంటున్నారు. గతంలో మధ్యవర్తులకు టోకుగా విక్రయించే అన్నదాతలు నేడు తామే స్వయంగా ఉత్పత్తులను అమ్ముతుండగా వినియోగదారుల నుంచి ఆదరణ కనబడుతోంది. జగిత్యాల జిల్లాలో వరి తరువాత ప్రధాన పంట మొక్కజొన్న పంట వచ్చిన సమయంలో పచ్చికంకులను చాలామంది రైతులు పట్టణాలు, పల్లెల్లో వాహనాలపై తిరుగుతూ పెద్దఎత్తున విక్రయించారు. గతంలో కూరగాయలు మాత్రమే ఇలా విక్రయించగా ప్రస్తుతం కర్బూజ కాయలు, పల్లికాయ, లో దోసకాయలు, పండుమిరప, ఎండు మిరపకాయలు, నువ్వులు, అలసందలు, అనపకాయ, పెసలు, మినుములు, కందులు, ఆవాలు, ధనియాలు, ఉలవలు, ఉల్లిగడ్డలు, ఎల్లిగడ్డలు, మామిడి, సీతాఫల్, బొప్పాయి, తైవాన్‌జామతో పాటుగా మల్లె, బంతి తదితర పూలనుకూడా చాలామంది రైతులు నేరుగా విక్రయిస్తు న్నారు. కొంతమంది రైతులైతే తాము పండించిన సన్నధాన్యాన్ని మరాడించి బియ్యాన్ని కూడా నేరుగా విక్రయిస్తూ లాభాలు పొందుతున్నారు. రైతులు వ్యక్తిగతంగా, మహిళా సంఘాలద్వారా పసుపు, మిరప, ధనియాలు తదితర పొడులు, పిండిలను, నువ్వులు, వేరుసెనగ నూనెను విక్రయిస్తుండగా మరికొందరు అడుగు ముందుకేసి ఆన్‌లైన్‌లోనూ ఆర్డర్లను తీసుకుని ఉత్పత్తులను సరఫరా



చేస్తుండటం నూతన ఒరవడిని తెలుపుతోంది.

జగిత్యాల జిల్లాలోని చాలా మంది రైతులు స్థానికంగా పల్లెల్లో తిరుగుతూ నేరుగా ఉత్పత్తులను అమ్ముతుండగా కొందరు మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, ఆర్మూర్ జిల్లాలకూ తమ ఉత్పత్తులను తీసుకెళు న్నారు. సాధారణ రోజులతోపాటుగా వారసంతలు జరిగే ప్రదేశాలకూ తమ ఉత్పత్తులను తీసుకెళ్లి వినియోగదారులకు విక్రయిస్తున్నారు. దీంతో మధ్యవర్తుల జోక్యం తగ్గి రైతుకు మంచి ధర వస్తోంది.

# ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్న అధికారులు

**- పోస్టర్లు, వాల్ పెయింటింగ్, ఆటోల బ్యానర్లు తొలగింపు**

**- ఒక రోజు గడువు, తొలగించకపోతే కఠిన చర్యలు**






రామన్నపేట, అక్టోబర్ 10(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో ఎన్నికల నియమావళి నీ అధికారులు కట్టుదిట్టం చేసి, పకడ్బందీగా అమలు చేస్తున్నారు. రామన్నపేట పట్టణంలో జూనియర్ కళాశాల ముందు సుభాష్ సెంటర్, బస్టాండ్ సెంటర్లో, పాత బస్టాండ్, ఆంజనేయ స్వామి ఆలయం, పోస్టాఫీసు, రైల్వే స్టేషన్, తదితర పరిసర ప్రాంతాల్లో మండల తహశీల్దార్, ఎంపిడిఓ లు కలిసి తనిఖీలు నిర్వహించారు. గోడలపై ఉన్న వాల్ పోస్టర్ లు, వాల్ పెయింటింగ్, లు ఎన్నికల కోడ్ ఉన్నందున అలాంటివి ఉండకూడదని తొలగించారు. ఆటోలకి ఉన్న ఫ్లెక్సీలు, బ్యానర్ లు, పోస్టర్లు, స్టిక్కర్ లు, జెండాలు ఏటువంటివి పార్టీలకి సంబందించి సింబల్ లు ఉండకుండా తొలగించారు. ఈ రోజు చేసినవి కాకుండా రేపటి నుండి ఎటువంటివి లేకుండా తొలగించడడానికి ఒక రోజు గడువు ఇచ్చి, మరుసటి రోజు నుండి ఎక్కడ కనిపించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు జరుగుతుందని, నియమావళి పాటించకుండా దిక్కరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు. అధికారులు మండల తహశీల్దార్ లాల్ బహుదూర్, ఎంపిడిఓ జి.జెలెందర్ రెడ్డి, ఎంపీఓ అంజి రెడ్డి, రామన్నపేట మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి ఖధీర్, గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# ఎకరాకు 6.23 క్వింటాళ్ల కొనుగోలుకు పరిమితి

ఆదిలాబాద్ :ఆదిలాబాద్ మండలం జందాపూర్ గ్రామానికి చెందిన రైతు నారాయణ 9 ఎకరాల్లో శనగ వేశారు. ఎకరానికి సగటున 8 క్వింటాళ్ల చొప్పున 72 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ప్రభుత్వ నిబంధనల మేరకు 49.84 క్వింటాళ్లు మాత్రమే విక్రయించుకోవడానికి వీలుంది. మిగిలింది ప్రైవేట్‌లో విక్రయించాలి. ఎకరా పరిమితిని 8 క్వింటాళ్లకు పెంచితే రైతులకు మేలు జరిగేదని ఆయన అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు విక్రయించాలంటే అన్నదాతలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో శనగ కొనుగోలు చేసేందుకు జిల్లాలో మార్క్‌ఫెడ్ 9 కేంద్రాలను ఏర్పాటు చేసింది. పంట క్రయవిక్రయాల్లో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు.. రైతుల నుంచి మాత్రమే పంటను కొనుగోలు చేసేలా.. వ్యవసాయ శాఖ యాసంగి సర్వేలో పేర్లు నమోదు చేసుకున్న వారి నుంచి మాత్రమే కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతు పట్టాపాసుబుక్ నెంబర్ నమోదు చేయగానే ఎన్ని ఎకరాల్లో సాగు చేశారనే వివరాలు సంగణకంలో వస్తున్నాయి. ఆ వివరాల మేరకు ఎకరాకు 6.23 క్వింటాళ్ల చొప్పున ఎంత మొత్తం విక్రయించుకోవడానికి వీలుందనేది రైతు పేరున టోకెన్ ఇస్తున్నారు. ఆన్‌లైన్‌లో పేర్లు లేని రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. జిల్లాలో చాలా మంది రైతులకు ఈ సీజన్‌లో ఎకరానికి 8 క్వింటాళ్లపైనే దిగుబడి వచ్చింది. వ్యవసాయ శాఖ సైతం ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ప్రభుత్వం ఎకరాకు 6.23 క్వింటాళ్లు మాత్రమే తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. మిగిలిన పంటను విక్రయించడం పెద్ద సమస్యగా మారింది. జిల్లాలో ఈ సీజన్‌లో ఏడు లక్షల క్వింటాళు వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే ఆదిలాబాద్, జైనథ్, బేల, తాంసి తదితర కేంద్రాలను ప్రారంభించారు. శనగ కొనుగోళ్లలో అక్రమాలు జరగకుండా, ఏ రైతు నుంచి కొనుగోలు చేశారు. నాణ్యత తదితర వాటిని తెలుసుకునేందుకు గత సీజన్‌లో ప్రవేశపెట్టిన క్యూఆర్‌కోడ్



లేకుండానే ఈ సీజన్‌లో ఆదిలాబాద్ మార్కెట్లో కొనుగోలు చేస్తున్నారు. క్యూఆర్‌కోడ్ ప్రింటింగ్‌లో జాప్యం జరగడంతో తాజాగా టోకెన్‌లో లాట్ నెంబరును వేసి, ఆ నెంబరును రైతు విక్రయించిన సంచిపై వేస్తున్నారు. క్యూఆర్‌కోడ్ ఉంటేనే టోకెన్లు ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని, లాట్ నెంబరు వేయడంతో కొనుగోళ్లు వేగంగా జరుగుతున్నట్లు రైతులు తెలిపారు. ఆదిలాబాద్‌కు చెందిన రైతు నర్సింగ్ నాలుగెకరాల్లో శనగ పండించారు. ఎకరానికి ఆరు క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. అయితే పంట విక్రయించడానికి భారం రైతులపైనే వేస్తున్నారని అన్నారు. సంచిలో శనగను నింపినందుకు రూ.5, తూకంతో పాటు సంచి కుట్టినందుకు మరో రూ.5, మార్కెట్లో శనగను ఖాళీ చేసినందుకు రూ.100-200 చొప్పున తీసుకుంటున్నారని అన్నారు. కౌలు తీసుకొని పంటను సాగు చేసిన రైతులకు మద్దతు ధర లభించని పరిస్థితి నెలకొందని వాపోయారు. వ్యవసాయ శాఖ చేపట్టిన సర్వేను ప్రామాణికంగా తీసుకొని శనగ కొనుగోళ్లు జరుగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు ఆన్‌లైన్‌లో పేర్లు ఉన్న రైతుల నుంచి నిర్ణయించిన మొత్తాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఎక్కువ దిగుబడి వచ్చిన రైతుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

# నిరీక్షణకు తెర.. ఫలించనున్న కల



నిర్మల్ :గొల్లకురుమలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం 4 ఏప్రిల్ 2017న గొర్రెల పంపిణీకి శ్రీకారం చుట్టింది. 75శాతం రాయితీపై రెండు విడతలుగా వీటిని పంపిణీ చేయాలని నిర్ణయించింది. జిల్లాల్లోని గ్రామ పంచాయతీల్లో ఎంపీడీవో, తహసీల్దార్, పశువైద్యాధికారి బృందం సభ్యులను డ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. మొదటి, రెండో విడతల్లో కలిపి ఉమ్మడి జిల్లాలో 41,542 యూనిట్లు మంజూరయ్యాయి. మొదటి విడతలో 19,519 మంది లబ్ధిదారులకు గొర్రె లు పంపిణీ చేయగా.. రెండోవిడతలో ఎంపికైన 22,043 మంది అయిదేళ్లుగా ఎదురుచూస్తున్నారు. రెండో విడతలో ఎంపికైన లబ్ధిదారులు అప్పులుచేసి తమ వాటా కింద రూ. 31,250 చొప్పున డీడీల రూపంలో చెల్లించారు. గురువారం నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో రెండో విడతలో అర్హులైన వారందరికీ ఏప్రిల్ నుంచి ఆగస్టు నెలాఖరు వరకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకోవడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి. వచ్చే నెల నుంచి రెండోవిడత గొర్రెల పంపిణీ చేయనున్న క్రమంలో మళ్లీ దళారులు రంగప్రవేశం చేసే అవకాశం ఉంది. మొదటిదఫాలో గొర్రెల పంపిణీ సక్రమంగా చేపట్టలేదన్న ఆరోపణలు వచ్చాయి. కొంతమంది దళారులు స్థానికంగా గొర్రెలను కొనుగోలు చేసి అధికారులకు అప్పజెప్పారనే ఫిర్యాదులు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని గ్రామాల్లో నేరుగా లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేయకుండా డబ్బులతో సరిపెట్టారనే విషయాలు బయటపడ్డాయి. నిర్మల్ జిల్లాలోని మొదటివిడత ఎంపికైన వారికి మహారాష్ట్రలోని సాంవ్లి, సతార్ జిల్లాలో గొర్రెలు కొనుగోలు చేయాల్సి ఉన్నా.. అక్కడ గొర్రెలు లభించని పక్షంలో నాందేడ్, భైంసా పరిసర గ్రామాల్లో కొనుగోలు చేశారు. రికార్డుల్లో మాత్రం సాంవ్లి, సతార్ జిల్లాల నుంచి కొనుగోలు చేసి తీసుకొచ్చినట్లు రాశారు. మిగతా జిల్లాల్లోనూ ఇలాంటి అక్రమాలు చోటు చేసుకున్నట్లు వెలుగులోకి వచ్చాయి. రెండోవిడత పంపిణీలో అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టితే లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతుంది. ఈ పంపిణీలో దళారుల ప్రవేశం లేకుండా ఉన్నతాధికారులు ముందస్తు జాగ్రత్త వహించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని లబ్ధిదారులు కోరుతున్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

పెద్దపల్లి :గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్ష చట్ట విరుద్ధమని జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ తెలిపారు. జిల్లా కార్యాలయంలో నిర్వహించిన గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం జిల్లా సలహా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు చట్టం పరిధిలోని నిబంధనలు పాటించాలని సూచించారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే మూడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించనున్నామని వెల్లడించారు. జిల్లాలోని పది స్కానింగ్ కేంద్రాల్లో తనిఖీలు చేస్తున్నామని పేర్కొన్నారు. తల్లిగర్భంలో ఉన్నప్పుడు శిశువు ఆడా, మగ అని తేల్చరాదన్నారు. జిల్లాలో వెయ్యి మంది మగ పిల్లలకు 948 మంది ఆడపిల్లలు జన్మిస్తున్నారని చెప్పారు.



# చలానా మేళతో.. కోట్లకు కోట్లు పొంగి పొర్లుతోన్న ఖజానా

హైదరాబాద్ : కొండలా పేరుకు పోయిన ట్రాఫిక్ చలానాల్ని క్లియర్ చేసేందుకు మెసేజ్ ల మీద మేసేజ్ లు పంపినా స్పందించని తెలంగాణ ప్రజలు.. ఇప్పుడు మాత్రం ఒకే ఒక్క ప్రకటనతో.. ఉరుకులుపరుగులు తీస్తున్నట్లుగా తమకున్న పెండింగ్ చలానాల్ని పూర్తి చేస్తున్న వైనం చూస్తే.. ఆశ్చర్యంతో అవాక్కు అవ్వాల్సిందే. ట్రాఫిక్ ఉల్లంఘనలకు ఎడాపెడా విధించే చలానాల్ని విధించటం ఒక ఉద్యమంగా ట్రాఫిక్ పోలీసులు వేసేవారు. నెలావారీ టార్గెట్లు విధించి మరీ వేసిన చలానాలు మొత్తంగా కోట్లాది చలానాలుగా పేరకుపోయాయే కానీ.. వాటికి విధించిన ఫైన్లు మాత్రం వసూలు కాని పరిస్థితి. ఇలాంటి వేళ.. కోట్లాది చలానాలను క్లియర్ చేయటంతో పాటు.. కేసుల్ని ఒక కొలిక్కి తీసుకురావటం.. ఖజానాకు భారీగా ఆదాయాన్ని సమకూర్చేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్ర పోలీసులు వినూత్న పథకాన్ని తెర మీదకు తీసుకొచ్చారు. ట్రాఫిక్ చలానాల్ని క్లియర్ చేసేందుకు వీలుగా.. డిస్కౌంట్ మేళాను షురూ చేశారు. ఇందులో భాగంగా టూ వీలర్ మీద ఉన్న చలానా మొత్తంలో కేవలం 25 శాతం చెల్లిస్తే చాలు.. మిగిలిన 75 శాతం రాయితీగా ఇవ్వనున్నట్లుగా ప్రకటించారు. దీనికి సంబంధించిన సాఫ్ట్ వేర్ ను సిద్ధం చేసి.. ఈ నెల ఒకటి నుంచి ఈ మేళాను షురూ చేశారు. ఈ మేళాకు ఆశించిన దాని కంటే ఎక్కువ స్పందన



లభిస్తోంది. తొలి మూడు రోజుల్లో ఏకంగా 40 లక్షల చలానాలు క్లియర్ అయ్యాయి. ఇందుకుగాను తెలంగాణ రాష్ట్ర ఖజానాకు ఏకంగా రూ.40 కోట్ల ఆదాయం జమ కావటం గమనార్హం. పెండింగ్ లో ఉన్న చలనాలకు కేవలం నెల రోజుల కాల పరిమితితో డిస్కౌంట్ మేళాను నిర్వహించటం.. ఇందుకు మార్చి 31 చివరి తేదీగా నిర్ణయించటంతో.. చలానాల్ని చెల్లించేందుకు ఆన్ లైన్ లో క్యూ కడుతున్నారు. ఈ డిస్కౌంట్ మేళా షురూ అయిన మొదటి రోజున శివరాత్రి పర్వదినం అయినప్పటికీ ఏకంగా రూ.9 కోట్ల మేర ఆదాయం ఖజానాకు వచ్చింది చేరింది. రెండో రోజున దాదాపు రూ.15కోట్ల మేర ఆదాయం వచ్చింది. ముచ్చటగా మూడో రోజున.. రూ.16 కోట్ల ఆదాయం వచ్చినట్లుగా తెలుస్తోంది. అంటే.. కేవలం మూడు రోజుల వ్యవధిలో పెండింగ్ చలానాలు క్లియర్ చేసుకున్న వాహనదారుల పుణ్యమా అని..తెలంగాణ రాష్ట్ర బొక్కసంలో రూ.40 కోట్లు జమ కావటం విశేషం. మరో 28 రోజుల పాటు చలానాలు చెల్లించేందుకు అవకాశం ఉన్నప్పటికీ.. వీలైనంత త్వరగా తమకున్న పెండింగ్ చలానాలు క్లియర్ చేయటం మీద వాహనదారులు ప్రత్యేక ఆసక్తిని ప్రదర్శించటం గమనార్హం.కరోనా నేపథ్యంలో పెండింగ్ చలానాల క్లియరెన్సు నిర్ణయాన్ని తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ చలానా మేళాకు ఒక సెకనులో గరిష్ఠంగా 45 వేల హిట్లు వచ్చాయని.. నిమిషానికి 700 చలానాలు చెల్లింపులు జరిగినట్లుగా పోలీసులు చెబుతున్నారు. భారీగా పెరిగిన రద్దీని తట్టుకునేలా వెబ్ సైట్ సర్వర్ సామర్థ్యాన్ని పెంచామని.. నిమిషానికి వెయ్యి చలానాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి యథావిధిగా పాత పద్ధతిలోనే జరిమానాలు విధిస్తామని.. ఈసారి చలానాలు చెల్లించకుంటే రాయితీ కల్పిస్తారన్న ఆలోచన వద్దని.. ఈసారి ఉల్లంఘనులపై చట్టప్రకారం చర్యలు ఖాయమని తెలంగాణ పోలీసులు స్పష్టం చేస్తున్నారు. తాజాగా వసూలు అవుతున్న వసూళ్ల తీరు చూస్తే.. రికార్డు స్థాయిలో ఆదాయం ఖజానాకు చేరే అవకాశం ఉందన్న మాట వినిపిస్తోంది.

# బాల్య వివాహం చట్టరీత్యా నేరం ఎస్ఐ సాంబమూర్తి

రామడుగు: రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సర్పంచ్ చిలుముల రజిత ప్రభాకర్ ఆధ్వర్యంలో బాల్య వివాహం నిర్మూలన, అక్షరాస్యత పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామడుగు ఎస్ఐ సాంబమూర్తి హాజరై అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్,జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్ఐ సాంబమూర్తి మాట్లాడుతూ ఆడ పిల్లలకి చిన్న వయసులోనే వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు.చిన్న వయసులోనే తల్లి కావడంతో పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఎదగరని పేర్కొన్నారు. పెళ్లీడు వచ్చేవరకు ఆడపిల్లలను చదివించాలి అన్నారు. అనంతరం టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కలిగేటి లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అప్పుడే పుట్టిన ఆడ శిశువు నుంచి పెళ్లీడు వచ్చి పెళ్లి చేసే అంత వరకూ అనేక రకాలుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. అనంతరం గ్రామీణ బ్యాంక్ నోడల్ అధికారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేడు దేశం డిజిటల్ ఇండియా గా మారిందన్నారు. సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ అనిల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ కోటేషనీ ఉప సర్పంచ్ ముచ్చింతల నరేందర్ రెడ్డి, విలేజ్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ చిలుముల ప్రభాకర్, ఎంపీటీసీ కనకయ్య వార్డు సభ్యులు, కార్యదర్శి త్రిదండి శ్రీనివాస్, వివో సుజాత,కృష్ణవేణి, అంగన్వాడి టీచర్ సరోజన,మోహన, ఏఎన్ఎం బండారి తార, ఆశ వర్కర్ మంగా, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# భూ వివాదంలో మంచు ఫ్యామిలీ

తిరుపతి, : మంచు మోహన్ బాబు ఫ్యామిలీ భూ వివాదంలో చిక్కుకుంది. ఆయన తన సొంత మండలం చిత్తూరు జిల్లా చంద్రగిరిలో ప్రభుత్వానికి చెందిన భూముల్ని తమపై రాయించుకున్నారని ఆన్ లైన్ చేయించుకున్నారని తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. మోహన్ బాబు పేరుపై రెండున్నర ఎకరాలు, ఆయన పెద్ద కుమారుడు విష్ణుపై దాదాపుగా మరో రెండెకరాల స్థలం ప్రభుత్వం ఇచ్చినట్లుగా ఆన్ లైన్లో నమోదయింది. ఈ వివరాలు ఈ సేవ నుంచి బయటకు వచ్చాయి. ఇందులో ఆయనకు ప్రభుత్వం డి పట్టా ద్వారా ఇచ్చిందని తెలుపుతూ ఉంది. 2015లో ఇలా కేటాయించినట్లుగా రికార్డులలో ఉంది. డీ పట్టాలంటే ప్రభుత్వం పేదలకు ఇళ్లు నిర్మించుకోమని.. లేదా పొలం సాగు చేసుకోమని ఇచ్చే పట్టారు. సాధారణంగా బడుగు, బలహీనవర్గాలకు ఆదాయ వనరులు లేని వారికి ఇస్తారు. వీటిని అసైన్డ్ ల్యాండ్స్ అని కూడా అనొచ్చు. ఈ భూముల్ని మోహన్ బాబు ఫ్యామిలీకి ఎలా ఇచ్చారు ? ఏ ప్రాతిపదికన ఇచ్చారు ? అన్నదానిపై స్పష్టత లేదు. ప్రభుత్వం ఏమైనా ఉత్తర్వులు ఇచ్చిందా లేకపోతే సొంతంగా అధికారులతో లాబీయింగ్ చేసుకుని ఆ భూమిని మోహన్ బాబు ఫ్యామిలీ సొంతం చేసుకుందా అన్నది తేలాల్సి ఉంది. మోహన్ బాబు కుటుంబం ఈ ఆరోపణలపై ఇంత వరకూ స్పందించలేదు. కానీ ఇది తీవ్రమైన విషయంగా మారే అవకాశం ఉంది.

ఆ భూమి మోహన్ బాబు, ఆయన కుమారుడిపై మారడం అనేది ఎవరి పని అనేది తేలేది క్రిమినల్ కేసులు పెట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు ఇచ్చి ఉంటే మరింత రాజకీయ వివాదం అవుతుంది. ప్రభుత్వానికి తెలియకుండా అధికారులతో కుమ్మక్కయి ఆ భూమికి పత్రాలు సృష్టించుకుని ఉంటే మాత్రం మోహన్ బాబు ఫ్యామిలీ తీవ్ర ఇక్కట్లలో పడినట్లే అనుకోవాలి. అయితే ఎవరూ చేయకుండా ఈ భూముల పేర్లు మోహన్ బాబు ఆయన కుటుంబసభ్యుల పేర్లపైకి మారే అవకాశమే లేదు. ఇది ప్రభుత్వ భూములు కాబట్టి ఈ విషయాన్ని ఇవాళ కాకపోతే రేపైనా ప్రభుత్వాలు విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉంటుంది. దీనిపై మోహన్ బాబు ఫ్యామిలీ స్పందించి వివరణ ఇస్తే అనవసర ప్రచారాలకు తెరపడే అవకాశం ఉంది.

# వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు ఇక స్వస్తి

**ఉద్యోగులకు ఆఫీసలు నుంచి మెయిళ్లు**
**గూగుల్ కూడా తన ఉద్యోగులకు సందేశాలు**
**ఏప్రిల్ నాలుగు నుంచి ఇక హాజరు తప్పనిసరి**



న్యూఢిల్లీ: కరోనా వ్యాప్తి నివారణ చర్యలో భాగంగా అనేక సంస్థలు.. తమ ఉద్యోగులకు విధులను ఇంటినుంచి నిర్వహించే అవకాశం కల్పించింది. అయితే గత కొన్ని రోజులుగా కరోనా వైరస్ వ్యాప్తి నెమ్మదించింది. అంతేకాదు.. వ్యాక్సినేషన్ కార్యక్రమం కూడా దాదాపు పూర్తి అయింది. దీంతో చాలా సంస్థలు మళ్ళీ తమ ఉద్యోగులను తిరిగి ఆఫీసుకు రావాలని ఆదేశిస్తున్నాయి. తాజాగా సెర్చింజన్ దిగ్గజ సంస్థ గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాకు చెందిన తమ ఉద్యోగులను ఏప్రిల్ 4 నుంచి ఆఫీసులకు రావాలిందిగా కోరింది. వాలంటరీ వర్క్ ఫ్రం హోం ఆప్షన్‌కు దిగ్గజ సెర్చింజన్ సంస్థ స్వస్తి పలికింది. ఈ మేరకు తమ సంస్థకు చెందిన ఉద్యోగులకు మెయిల్స్ పంపిస్తున్నారు.. ఇదే విషయంపై గూగుల్ వైఎస్ ప్రెసిడెంట్ జాన్ కేసీ స్పందిస్తూ.. బే ఏరియా సహా పలు అమెరికన్ లోని అనేక ప్రాంతాల ఉద్యోగులను ఏప్రిల్ 4 నుంచి ఆఫీసుకు రమ్మనమని చెప్పినట్లు పేర్కొన్నారు. అంతేకాదు గతరెండు సంవత్సరాలుగా తమ ఉద్యోగుల్లో ఎక్కువమంది ఇంటినుంచి విధులను నిర్వర్తిస్తున్నారని.. అయితే కరోనా క్రమంగా తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో బే ఏరియా సహా పలు లొకేషన్స్‌లో తమ ఎంప్లాయిస్ ను హైబ్రిడ్ వర్క్ వీక్ పద్ధతిలోఆఫీసులకు రప్పిస్తామని చెప్పారు. అయితే ఆఫీసుకు వచ్చే ఉద్యోగులకు కొన్ని సూచనలు కూడా చేశారు. విధులకు వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని.. వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా కరోనా నిబంధనలు పాటించాలని డేవిడ్ రాడ్‌క్లిఫ్ ఉద్యోగులకు పంపిన మెయిల్ లో స్పష్టం చేశారు. అంతేకాదు తమ సంస్థలోని ఫిట్‌నెస్ సెంటర్లు, షటిల్ సర్వీసులు, పాంట్రీలు వంటి ప్రదేశాలను కూడా తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. అయితే ప్రస్తుతం అమెరికాకు చెందిన గూగుల్ ఉద్యోగులకు మాత్రమే వర్క్ ఫ్రమ్ హోమ్ నిబంధనలు క్యాన్సిల్ చేస్తున్నామని.. చెప్పారు.

# ఆరుతడి పంటలతో అధిక దిగుబడులు



సోన్,: ఆ ఊళ్లలోకి వెళ్తే చాలు.. పచ్చని పైర్లు మనసును దోచేస్తాయి. కాలమేదైనా రకరకాల పంటలతో కళకళలాడుతూ ఆహ్లాదాన్ని పంచుతాయి. నిర్మల్ జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉండే న్యూవెల్మల్, బొప్పారం గ్రామాల రైతులు సాగులో తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఏడాదికి మూడు పంటలు పండిస్తూ, అధికంగా లాభాలు ఆర్జిస్తున్నారు. ముఖ్యంగా అరుతడి పంటలైన సోయా, నువ్వులు, వేరుశనగ, మక్క తదితరాలపై దృష్టిపెట్టి, మంచి దిగుబడి సాధిస్తున్నారు. రెండు దశాబ్దాలుగా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలే వేస్తూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంట్, సాగునీరు, ఇతర పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. నిర్మల్ జిల్లా కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న న్యూవెల్మల్, బొప్పారం జంట గ్రామాలుగా పిలువబడుతుంటాయి. ఈ రెండు గ్రామాల్లో రైతులు తమకున్న సాగునీటి వనరులను సద్వినియోగించుకొని ఏడాదిలో మూడు పంటలు పండిస్తున్నారు. తద్వారా ఆర్థిక పరిపుష్టిని సాధిస్తున్నారు. 20 ఏళ్లుగా మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తూ అధిక ఆదాయం పొందుతున్నారు. శ్రీరాంసాగర్‌లో ముంపునకు గురైన ఈ జంట గ్రామాలు 30 ఏళ్ల కింద పునరావాసం కింద ఏర్పడ్డాయి. రోడ్డుకు అటు, ఇటు ఈ గ్రామాలు ఉండడంతో వెల్మల్ బొప్పారం గ్రామాలుగా ప్రజలు పిలుస్తారు. శ్రీరాంసాగర్ సరస్వతీ కెనాల్ ఈ గ్రామం ద్వారా వెళ్తుండడంతో రైతులు కాలువ నీటిని ఉపయోగించు కొని పంటలు పండిస్తున్నారు. మరికొందరు బోర్లు వేసుకొని సాగు చేస్తున్నారు. గతంలో రెండు పంటలనే పండించగా, ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంట్‌ను సద్వినియోగం చేసుకుంటూ ఏడాదికి మూడు పంటలు వేస్తున్నారు. న్యూవెల్మల్, బొప్పారం గ్రామాల్లో 1800 ఎకరాల్లో పంటలు పండిస్తారు. మొత్తంగా 900 మంది రైతులు ఉన్నారు. చాలా మంది రైతులకు వ్యవసాయ భూమి తక్కువ విస్తీర్ణంలో ఉంటుంది. ఈ ప్రాంతంలో ఎర్రరేగడి నేలలు కావడంతో, భూమి సారాన్ని బట్టి పంటలను ఎంచుకుంటున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో జూన్ నెలలో సోయా, మొక్కజొన్న పంటలను వేస్తారు. ఈ పంటలు సెప్టెంబర్‌లో చేతికి వస్తాయి. పచ్చి మక్క కంకులను స్థానికంగా విక్రయించుకొని ఆదాయం పొందుతారు. సోయా పంటను కూడా సెప్టెంబర్‌లో విక్రయించడంతో అక్టోబర్‌లో రెండు పంటలకు సిద్ధమవుతారు. అక్టోబరులో మార్కెట్లో ఆయిల్‌కు భలే డిమాండ్ ఉండడంతో వేరుశనగను వేస్తారు. దీని పంట కాలం 120 రోజులు కావడంతో ఫిబ్రవరి లోపు చేతికొస్తుంది. ప్రస్తుతం మార్కెట్లో పచ్చి పల్లికి భలే డిమాండ్ ఉంది. దీంతో రైతులు పచ్చి పల్లిని తీసి సంచుల్లో నింపి స్థానికంగా అమ్ముకోవడమే కాకుండా నిజామాబాద్, నాగ్‌పూర్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు కూడా ఇక్కడి నుంచే తరలిస్తారు. ప్రస్తుతం క్వింటాలుకు రూ. 7వేల వరకు ధర పలుకుతోంది. గతంలో పచ్చి పల్లి కాకుండా పల్లి తీసి ఆరబెట్టి మార్కెట్‌కు తరలిస్తే మార్కెట్లో రూ. 8-10వేల వరకు ధర పలికేది. వేరుశనగ ఎండబెట్టడంతో తూకంలో బరువు తక్కువగా ఉండడం వల్ల రైతులకు మార్కెట్లో లభిస్తున్న ధర గిట్టుబాటు అయ్యేది కాదు. దీంతో రైతులు పచ్చి వేరుశనగనే విక్రయించి ఆదాయం పొందుతున్నారు. దీనికితోడు వేరుశనగ గ్రాసానికి స్థానికంగా డిమాండ్ ఉంది. పశువులకు ఇది మేత కోసం ఉపయోగపడడంతో చుట్టుపక్కల గ్రామాల రైతులు పల్లికాడ్‌ను (గ్రాసం) ట్రాక్టర్, ఎడ్లబండ్ల ధరతో విక్రయిస్తారు.


# మరుగుదొడ్ల నిర్వహణ.. వివాదం

గుంటూరు, : గుంటూరులో మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించే ప్రజా మరుగుదొడ్ల వద్ద రుసుం వసూలుకు వార్డు సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులను నియమిస్తూ మున్సిపల్ అదనపు కమిషనర్ నిరంజన్‌రెడ్డి జారీ చేసిన సర్కులర్ ఉద్యోగ వర్గాల్లో కలకలం రేపింది. గుంటూరులోని ఐదుచోట్ల ఉన్న మరుగుదొడ్ల నిర్వహణకు గతంలో ఉన్న కాంట్రాక్టు సంస్థ గడువు తీరడంతో మళ్లీ టెండర్లు పిలిచేందుకు న్యాయపరమైన చిక్కులు ఉండడం వల్ల నేరుగా సచివాలయాల ఉద్యోగులను మూడు సిఫ్టులుగా ఇక్కడ పనిచేయాలని అదనపు కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఫిబ్రవరి 28 నుంచి తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకూ ఈ విధులు నిర్వహించాలని ఆదేశించారు. రుసుం వసూలుపై పర్యవేక్షణ బాధ్యతలను మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు కేటాయించారు. గుంటూరులోని గాంధీ పార్కు, బండ్ల బజారు, కృష్ణాపిక్చర్ ప్యాలెస్, ఎన్‌టిఆర్ బస్టాండ్, కొల్లి శారదా మార్కెట్ తదితర ప్రదేశాల్లో ఉన్న మరుగుదొడ్లకు ఒక్కో చోట ముగ్గురు వార్డు కార్యదర్శులను నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. వీరి విధులను పర్యవేక్షించేందుకుఆయా ప్రాంతాల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను పర్యవేక్షకులుగా నియమించారు. అంతేగాక ఒక్కో వార్డు కార్యదర్శి ఎంత రుసుము వసూలు చేయాలో లక్ష్యం కూడా నిర్దేశించారు. గాంధీ పార్కు వద్ద రోజుకు రూ.ఐదు వేలు, బండ్ల బజారులో రోజుకురూ.300, కృష్ణాపిక్చర్ ప్యాలెస్ వద్ద రోజుకురూ.400, ఎన్‌టిఆర్ బస్టాండ్ వద్ద రోజుకురూ.1,000, కొల్లి శారదామార్కెట్ వద్ద రూ.2000 వసూలు చేయాలని నిర్దేశించారు. ఈ ఉత్తర్వులపై సచివాలయ ఉద్యోగులు భగ్గుమంటున్నారు. ఈ అంశం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో మంగళవారం సాయంత్రం అదనపు కమిషనర్ నిరంజన్ రెడ్డి వివరణ ఇచ్చారు. రుసుము వసూలు బాధ్యత పారిశుధ్య కార్మికులదని, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శి పర్యవేక్షణ చేయాలని సూచించామని పేర్కొన్నారు. దీనిపై మళ్లీ మరో సర్క్యులర్ ఇస్తామని తెలిపారు. ఉన్నత చదువులు చదివి పరీక్షలు రాసి ఉద్యోగాలు పొందిన వారిని ప్రభుత్వం ఇలాగేనా చూసేది అని సచివాలయాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకమ్మరావు ప్రశ్నించారు. అధికారులు సచివాలయ ఉద్యోగులను చాలా చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రష్యా శాటిలైట్ పై భారత్ పతాకం

న్యూఢిల్లీ, : ఉక్రెయిన్ పై రష్యా దాడి తర్వాత అంతరిక్ష పరిశ్రమ కూడా గందరగోళంలో పడింది. రష్యా శాటిలైట్ లాంచింగ్ రాకెట్ నుంచి కొన్ని దేశాల జెండాలను తొలగించింది. ఈ మొత్తం విషయానికి సంబంధించిన వీడియోను రష్యన్ స్పేస్ ఏజెన్సీఅధిపతి డిమిత్రి రోగోజిన్ షేర్ చేశారు. ఈ వీడియోను పంచుకుంటూ, “బైకోనూర్‌లోని మా బృందం కొన్ని దేశాల జెండాలు లేకుండా మా రాకెట్ మెరుగ్గా ఉంటుందని నిర్ణయించుకుంది” అని రాశారు. రాకెట్‌పై భారత జెండాను అమర్చగా, అమెరికా, జపాన్, యూకే దేశాల జెండాలను తొలగిస్తున్నట్లు వీడియోలో కనిపించింది. ఈ జెండాలు కజకిస్తాన్‌లోని బైకోనూర్‌లోని రష్యన్ లాంచ్ ప్యాడ్ నుండి రష్యన్ స్పేస్ రాకెట్ నుంచి తొలగించారు.రోస్కోస్మోస్ అతిపెద్ద రష్యన్ అంతరిక్ష సంస్థ. భారతదేశానికి చెందిన ఇస్రో తన రాకెట్‌తో ప్రపంచం నలుమూలల నుండి ఉపగ్రహాలను ప్రయోగించినట్లే, రోస్కోస్మోస్ కూడా చేస్తుంది. రోస్కోస్మోస్ తన రాకెట్ నుండి మార్చి 4న మూడు డజన్ల ఇంటర్నెట్ ఉపగ్రహాలను ప్రయోగించనుంది. కానీ ఇప్పుడు రష్యా ఏజెన్సీ ఇందుకు నిరాకరించింది. శుక్రవారం మార్చి 4 ప్రణాళిక ప్రకారం మూడు డజన్ల వన్‌వెబ్ ఇంటర్నెట్ ఉపగ్రహాలను ప్రయోగించబోమని తెలిపింది. ప్రత్యేకించి కంపెనీ కొత్త డిమాండ్లను తీర్చే వరకు ఈ నిషేధం ఉంటుందని రష్యన్ అంతరిక్ష సంస్థ పేర్కొంది. ఇంటర్నెట్ అనేది బ్రిటీష్ ప్రభుత్వానికి పాక్షికంగా స్వంతమైన కమ్యూనికేషన్ ఉపగ్రహ సంస్థ. వన్‌వెబ్ శుక్రవారం రష్యా సోయుజ్ రాకెట్‌లో 36 ఉపగ్రహాలను ప్రయోగించాలని భావించింది. కానీ లాంచ్ జరగదని రోస్కోస్మోస్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఉపగ్రహాలను రాకెట్ ప్రయోగిస్తున్న వీడియో ఇది. ఇందులో కొన్ని దేశాల జెండాలను తొలగిస్తున్నట్లు చూపిస్తున్నారు.వాస్తవానికి, ఉక్రెయిన్ దాడికి అమెరికా దాని మిత్రదేశాలు రష్యా ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకున్నందున రష్యా కూడా ఈ దేశాలపై కోపంగా ఉంది. రష్యా విమానాలకు అమెరికా తన గగనతలాన్ని మూసివేసింది. అమెరికా అధ్యక్షులు జో బిడెన్ ఉక్రెయిన్‌కు బిలియన్ డాలర్లు ప్రకటించారు. రష్యాలో, ఒక వైపు ఉక్రెయిన్ దాడికి వ్యతిరేకంగా నిరసన, మరోవైపు బ్యాంకు శాఖల వెలుపల పొడవైన లైన్లు ఉన్నాయి. అమెరికాతో పాటు యూరోపియన్ యూనియన్ కూడా పుతిన్‌పై ఆర్థిక ఆంక్షలు విధించింది. బీమా విషయంలో బ్రిటన్ తన నిబంధనలను కఠినతరం చేసింది. రష్యా అంతరిక్ష పరిశ్రమలోని కంపెనీలకు బ్రిటన్‌లో బీమా ఉండదని బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ అన్నారు

# కొత్త నిబంధనాలతో ఉపాధి హామీ



శ్రీకాకుళం, : పాధి హామీలో కొత్త నిబంధనలు కూలీలకు తలనొప్పిగా మారాయి. గ్రూపుల ఏర్పాటులో జాప్యం కారణంగా పూర్తిస్థాయిలో పనులు కల్పిస్తారో, లేదో అన్న సందేహం తలెత్తుతోంది. ఉపాధి నిధుల వినియోగంలో రాష్ట్ర ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసు (టిసిఎస్) సాఫ్ట్‌వేర్ స్థానంలో నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ సాఫ్ట్‌వేర్ కేంద్రంగా అమల్లోకి తెచ్చింది. దీంతోపాటు మరికొన్ని నిబంధనలు తీసుకొచ్చింది. దాని ప్రకారం పనులు కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో 38 మండలాల పరిధిలో 1096 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 6.24 లక్షల జాబ్‌కార్డులు ఉన్నాయి. 44,400 గ్రూపుల ద్వారా 1.92 కోట్ల మందికి ఉపాధి కల్పించే వారు. ఈ ఏడాది 2.48 కోట్ల మందికి పని కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించారు. గతంలో సుమారు 20 మంది సభ్యులు ఒక్కో గ్రూపులో ఉండేవారు. వారికి ఒక మేట్ ఉండగా, గ్రూపు సభ్యులతో కలిసి పనులు చేసేవారు. నూతన నిబంధనల ప్రకారం పాత గ్రూపులను రద్దు చేసి కొత్తవి ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ గ్రూపులకు మహిళలను మేట్లుగా నియమిస్తారు. గ్రూపు సభ్యులతో కలిసి మేట్‌లు ఎటువంటి పనులు చేయకుండా గ్రూపు సభ్యుల హాజరు తదితర అంశాలను పర్యవేక్షిస్తూ మొబైల్ ద్వారా మేట్లు అందించాల్సి ఉంటుంది. వీరికి వేతనాన్నీ ఇవ్వనున్నారు.సుమారు 80 నుంచి 120 మంది కూలీలతో ఒక గ్రూపు ఏర్పాటు చేయాల్సి ఉంది. కనీసం ఏడో తరగతి ఉత్తీర్ణత సాధించిన మహిళను ఒక్కో గ్రూపునకు మేట్‌గా నియమించే ప్రక్రియ సాగుతోంది. ఇది పూర్తయిన తర్వాత కూలీలకు పూర్తిస్థాయిలో అధికారికంగా పనులు కల్పించాల్సి ఉంది. అయితే ఇక్కడే అసలు సమస్య ఎదురవుతోంది. గ్రూపుల ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పూర్తిస్థాయిలో పనులు కల్పించలేని పరిస్థితి నెలకొంది. గత నెల 18వ తేదీ వరకు జిల్లాలో మూడు వేల గ్రూపులు మాత్రమే ఏర్పడ్డాయి. మిగిలిన గ్రూపులు పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రక్రియ జిల్లాలో వేగవంతం కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మండలాల్లో గ్రూపుల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసి, పనుల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది. కొత్త నిబంధనల ప్రకారం గ్రూపులు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు చెప్తున్నారు. ప్రతిఒక్కరికీ పని కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఉపాధి హామీ అధికారులు చెప్తున్నారు.

# చైనా, పాక్‌ల నుంచి భారత్ భద్రతకు ముప్పు : అమెరికన్ ఇంటెలిజెన్స్



న్యూఢిల్లీ : పాకిస్థాన్, చైనాలతో భారత దేశ సంబంధాల్లో ఇబ్బందులు కొనసాగే అవకాశం ఉందని అమెరికన్ నేషనల్ ఇంటెలిజెన్స్‌అంచనా వేసింది. 2020లో గాల్వన్‌లో జరిగిన ఘర్షణ పరిస్థితులు కొనసాగుతాయని, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థలు కశ్మీరులో హింసాత్మక చర్యలకు పాల్పడితే, పాక్‌పై భారత దేశం ప్రతీకార చర్యలకు దిగే అవకాశం ఉందని అంచనా వేసింది. వార్షిక ముప్పు అంచనా నివేదికలో అమెరికన్ నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ ఈ వివరాలను వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పాకిస్థాన్ చైనా , భారత దేశంమధ్య ఘర్షణలు జరిగే అవకాశం ఉందని, అటువంటి పరిస్థితుల్లో అమెరికా తక్షణమే దృష్టి సారించవలసిన అవసరం ఏర్పడవచ్చునని ఈ నివేదిక పేర్కొంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేటి కాలపు యుద్ధ లక్షణాలను నిర్వచించే యుద్ధమని చెప్తూ, అంతర్జాతీయ నిబంధనలను మార్చడం, పొరుగు దేశాలను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతూ, నిబంధనల ఆధారిత ప్రపంచ పరిస్థితులను మార్చే సామర్థ్యం చైనాకు ఉందని తెలిపింది. వివాదాస్పద సరిహద్దుల వెంబడి భారత్, చైనా తమ తమ సైన్యాలను పెద్ద ఎత్తున మోహరించిన విషయాన్ని ఈ నివేదిక ప్రస్తావించింది. అణ్వాయుధ సామర్థ్యంగల ఇరు దేశాల మధ్య ఘర్షణ జరిగే ప్రమాదం ఎక్కువగా ఉందని తెలిపింది. దీనివల్ల అమెరికన్లకు, అమెరికా ప్రయోజనాలకు ప్రత్యక్ష ముప్పు ఉండే అవకాశం ఉందని, ఫలితంగా అమెరికా జోక్యం అవసరమవుతుందని పేర్కొంది. ఉగ్రవాదులకు మద్దతివ్వడంలో పాకిస్థాన్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని, పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సైనిక బల ప్రయోగానికి దిగే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. పాక్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రవాద సంస్థలు కశ్మీరులో అశాంతిని, హింసను సృష్టించినాబీ భారత దేశంలో ఉగ్రవాద దాడి జరిగినా మోదీ ప్రభుత్వం పాకిస్థాన్‌పై విరుచుకుపడే అవకాశం ఉందని పేర్కొంది.

# చిత్తూరు త్వరలో బుల్లెట్ ట్రైన్స్

తిరుపతి, : జపాన్, జర్మనీ దేశాల్లో కనిపించే జెట్ స్పీడ్ బుల్లెట్ రైళ్లను త్వరలోనే జిల్లాలోనూ చూడబోతున్నాం. గంటకు 350 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లడం బుల్లెట్ ట్రైన్ ప్రత్యేకత. ఇప్పటి వరకు దేశంలోనే అత్యంత వేగంగా నడిచే శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలులో చెన్నై నుంచి 320 కిలోమీటర్ల దూరంలోని బెంగళూరుకు ప్రయాణించాలంటే గంటకు 70 కి.మీ సగటున దాదాపు ఐదు గంటల సమయం పట్టేది. ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ ద్వారా అయితే ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం కేవలం రెండు గంటలే. ఇప్పటికే దేశంలో ముంబై?అహ్మదాబాద్, ఢిల్లీ?వారణాసితో పాటు మరో మూడు మార్గాల్లో బుల్లెట్ ట్రైన్ కారిడార్లున్నాయి. ఆరో మార్గంగా చెన్నై?మైసూర్ కారిడార్‌ను జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించనున్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం 2018లోనే జర్మన్ ప్రభుత్వంతో సంప్రదింపులు చేసింది. 2020 జూన్‌లో చెన్నై?మైసూర్ రైల్వే కారిడార్ నిర్మాణానికి చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ప్రస్తుతం జిల్లాలోని పలమనేరు నియోజకవర్గం నుంచి తమిళనాడు సరిహద్దు వరకు ప్రాథమిక సర్వేతోపాటు బెంచిమార్క్‌ల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. కేంద్ర రైల్వేశాఖ ఎన్‌హెచ్‌ఆర్‌ఆర్‌సీఎల్ (నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్)ద్వారా చెన్నై?మైసూరు బుల్లెట్ ట్రైన్ పనులు చేపడుతోంది. 2019లోనే ఇందుకు సంబందించి డీపీఆర్ (డీటైల్ ప్రాజెక్టు రిపోర్ట్) సిద్ధం చేసింది. ఈ మార్గానికి సంబంధించిన ఇప్పటికే టెండర్ల ప్రక్రియను సైతం పూర్తి చేసింది. అందులో భాగంగా సర్వే పనులను ఇంజినీరింగ్ మాగ్నిట్యూడ్ కంపెనీ దక్కించుకుంది. ట్రాఫిక్‌కు సంబంధించిన పనులను వీకే ఇంజనీర్స్‌కంపెనీ, జనరల్ అలైన్‌మెం ట్ డ్రాయింగ్స్‌ను ట్రాన్స్‌లింక్ కంపెనీ, ఫైనల్ అలైన్‌మెంట్‌ను ఆర్వీ అసోసియేట్స్, ఓవర్‌హెడ్, అండర్‌గ్రౌండ్ పనులను సుబుది టెక్నాలజీస్ కంపెనీ చేపడుతోంది. ఆర్‌ఏపీ (రీసెటిల్‌మెంట్ యాక్షన్‌ప్లాన్)ని ఓవర్‌సీస్ మిన్?టెక్ కన్సల్టెంట్స్, ఎన్విరాల్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ రిపోర్ట్‌ను మరో కంపెనీ చేపట్టనున్నట్టు ప్రస్తుతం ఇక్కడ పనులు చేస్తున్న కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. చెన్నై నుంచి మైసూరు మార్గంలో కేవలం తొమ్మిది స్టాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. తమిళనాడులో చెన్నై, పూనమలై, అరక్కోణం, కర్ణాటకలో బంగారు పేట, బెంగళూరు, చెన్నపట్న, మండ్య, మైసూరు, జిల్లాలో కేవలం చిత్తూరులో మాత్రమే బుల్లెట్ రైళ్లు ఆగనున్నాయి. కారిడార్‌కు సమీపంలోనే చెన్నై?బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌హైవే ఉండేలా మార్గంలో అలైన్‌మెంట్ చేశారు. ఈ ప్రాజెక్టులో అండర్‌గ్రౌండ్ ( సొరంగమా ర్గం), ఎలివేషన్ వయాడక్ట్, ఓవర్‌హెడ్, ఫ్లైఓవర్ వంతెనలతో ట్రాక్ నిర్మాణం సాగనుంది.

# 'ఆదర్శ' విద్య వసతి మిథ్య!



సంగారెడ్డి :అక్షరాస్యత తక్కువగా ఉన్న మండలాల్లో ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసింది. బాలికలకు వసతి కల్పించి, బాలురకు డే స్కాలర్ కింద బోధన చేయాలన్న లక్ష్యంతో వీటికి శ్రీకారం చుట్టారు. జిల్లాలో పది ఆదర్శ పాఠశాలలున్నాయి. రెండు చోట్ల మినహా మిగతా విద్యాలయాల్లో విద్యార్థినులకు వసతి గృహాలు అందుబాటులోకి రాలేదు. ఈ బడుల్లో చదవడానికి ఆరో తరగతిలో ప్రవేశానికి పరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తారు. ప్రవేశం పొందిన చాలా మంది విద్యార్థినులు దూర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగుస్తూ ఇబ్బంది పడుతున్నారు. జిల్లాలో 10 ఆదర్శ పాఠశాలలున్నాయి. వీటిలో రామచంద్రాపురం, మునిపల్లిలో మాత్రమే వసతి గృహాలు వినియోగంలోకి వచ్చాయి. ఈ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతితో పాటు ఇంటర్మీడియట్ వరకు మొత్తం 3,695 మంది బాలికలు చదువుతున్నారు. వసతి సౌకర్యం లేకపోవడంతో దూర గ్రామాల నుంచి బాలికలు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బంది పడు తున్నారు. కొందరు ఆటోలను ఆశ్రయిస్తుండగా, మరికొందరు బస్సుల్లో వస్తున్నారు. 2022-23 విద్యా సంవత్సరం మరో నెలతో పూర్తికానుంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికైనా అన్ని చోట్ల భవన నిర్మాణ పనులు పూర్తి చేసేలా అధికారులు చొరవ చూపితే.. విద్యార్థినుల కష్టాలు దూరమయ్యే అవకాశం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర విద్య, మౌలిక సదుపాయాల సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాలల వసతి గృహాలు నిర్మిస్తున్నారు. 2012 సంవత్సరంలో ఒక్కో వసతి గృహానికి రూ.1.50 కోట్ల చొప్పున కేటాయించారు. ఆయా నిధులు పూర్తి స్థాయిలో విడుదల కాకపోవడం.. కొందరు గుత్తేదారులకు గిట్టుబాటు కాకపోవడంతో చాలా చోట్ల పనులు నత్తనడకన సాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపమూ కారణమనే విమర్శలున్నాయి. అందోలు మండలం అక్సాన్‌పల్లి, రాయికోడ్, పుల్కల్ మండలం బస్వాపూర్‌లో వసతి గృహాలు నిర్మాణ దశలోనే ఉన్నాయి. జిన్నారం, నాగల్‌గిద్ద మండలం మోర్గిలో పనులు పూర్తయినా వినియోగంలోకి తీసుకురాలేదు. వట్‌పల్లి మండలం పోతుగబోగుడ శివారులో రంగులు వేసే పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. హత్నూర మండలం గుండ్ల మాచనూరులోని ఆరేళ్ల కిందట నిర్మాణం పూర్తయినా ఇప్పటికీ వినియోగంలోకి రాలేదు.

# అమెరికాతో డ్రాగన్ కొత్తబాట




అమెరికా,చైనాల మధ్య సామరస్యం ఏర్పడితే ప్రపంచంలో ఇక ఎక్కడా ఏ సమస్యలూ ఉండవు. అయితే,రష్యా తన పూర్వ వైభవం కోసం ఏడాది పై నుంచి ఉక్రెయిన్‌పై సాగిస్తున్న దాడుల కారణంగా ప్రపంచ దేశాల ఆర్థిక పరిస్థితి బాగా దెబ్బతిన్నది. ముఖ్యంగా, రష్యా క్రూడ్‌పైనా,ఉక్రెయిన్ ఎరువులు,ఇతర సరఫరా లపైనా ఆధారపడిన దేశాలు ఎన్నో ఇబ్బం దులను ఎదు ర్కొంటున్నాయి. ఈ తరుణంలో అగ్రరాజ్యమైన అమెరికాతో చైనా సంబంధాలను మెరుగుపర్చుకోవాలని కోరుకోవడం స్వాగతించాల్సిన విషయమే. ఇరు దేశాల మధ్య కొన్ని విష యాల్లో ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ,అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలపట్ల సంబంధాల వృద్ధికి అవకాశాలు మెరుగవుతున్నాయని చైనా కొత్త విదేశాంగ మంత్రిగా ఇటీవల నియమితులైన క్విన్ గాంగ్ అన్నారు. ఆయన 2021 నుంచి 23 వరకూ అమెరికాలో చైనా రాయబారిగా పని చేశారు. ఈ వ్యవధిలో ఆయన మొత్తం 22 రాష్ట్రాల్లో పర్యటించినట్టు,అక్కడి ప్రజల ప్రేమాభిమానాలను స్వయంగా ,ప్రత్యక్షంగా చూసినట్టు గాంగ్ తెలిపారు. అమెరికా లోని పాఠశాలలు, విద్యా సంస్థల పనితీరును స్వయంగా పరిశీలించినట్టు ఆయన చెప్పారు. అమెరికా,చైనా అధ్యక్షులు ఇటీవల కలుసుకుని వాతావరణ మార్పుపైనా,ప్రపంచం ఎదుర్కొంటున్న పెక్కు సమస్యలపై చర్చిం చారనీ,వారి మధ్య సంపూర్ణ అవగాహన కుదిరిందని గాంగ్ తెలిపారు. సమస్యలను ఎదుర్కోవడంలో సారూప్యత ఉన్నప్పుడు,వాటి పరిష్కారానికి ఏకీకృత విధానాన్ని అనుసరించడం సాధ్యమేఅవుతుంది. అయితే,సమస్యలను పరిష్కరించుకోవాలన్న చిత్తశుద్ధి ,దృఢ దీక్ష అవసరం. అమెరికా అధ్యక్షునిగా రిపబ్లికన్ పార్టీ నాయకుడు డొనాల్డ్ ట్రంప్ ఉన్నప్పుడు చైనాతో నిత్యం ఘర్షణకు దిగుతూ ఉండేవారు. వాణిజ్య రంగంలో చైనా దాటుకుని పోతోందని ఆక్రోశం వ్యక్తం చేసేవారు. అసలు ట్రంప్ హయాంలోనే చైనాతో అమెరికా సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి. అంతకుముందు మెరుగుగా లేకపోయినా, చెడిపోలేదు. వాణిజ్య రంగంలోనే కాకుండా ఐటి పరిశ్రమల రంగంలో కూడా చైనా వేగంగా అభివృద్ధిని సాధించింది. చైనాకి చెందిన ఐటి నిపుణులు అమెరికాలో ఉద్యోగాలు సంపాదించి, తమ రహస్యాలను రహస్యంగా చైనాకు చేరవేస్తున్నారంటూ అప్పట్లో ట్రంప్ ఆరోపించేవారు. ఇది పూర్తిగా అసత్యం కాకపోయినా,ఇరుదేశాల సంబంధాలపై పెద్దగా ప్రభావం చూపలేదు. చైనా తైవాన్‌ని తమ దేశంలో కలుపుకునేందుకు చాలా కాలంగా ప్రయత్నిస్తోంది. ఇందుకు అమెరికా అడ్డుపడటంతో ఇరుదేశాల మధ్య సంబం ధాల్లో ఉద్రిక్తతలు పెరిగాయి. అమెరికా చట్టసభల అధ్యక్షురాలు నాన్సీ పెలోసీ తైవాన్‌ని సందర్శించడం చైనాకు కంటగింపు అయింది. తైవాన్ చుట్టూ అమెరికా సైనిక విన్యాసాలను నిర్వహించింది. తైవాన్ తమ దేశంలో అంతర్భాగమంటూ పదే పదేప్రకటనలు చేయడం,వాటిని తైవాన్ ఖండించడం,తైవాన్‌కి అమెరికా అండగా నిలవడంతో అగ్రరాజ్యం, చైనాల మధ్య దూ రం మరింత పెరిగింది. అప్పటి నుంచి చైనా అమెరికాపై ద్వేషాన్ని కక్కుతోంది. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ యుద్ధంలో చైనా రష్యాకు భారీగా ఆయుధాలనూ,ఆయుధ సామగ్రిని సరఫరా చేయడంతో అదే స్థాయిలో అమెరికా, దాని మిత్ర దేశాలు ఉక్రెయి న్‌కి ఆయుధాలను,క్షిపణులను అందిస్తున్నాయి.

# చాలీచాలని నీరు.. రైతుల పోరు



ఇచ్చోడ :మూడు కాలాల పాటు పంటలు పండాలంటే పుష్కలంగా నీరు ఉండాల్సిందే. కష్టపడేతత్వం రైతుకు ఉన్నా సాగు నీరు అందించే పరిస్థితి లేక ఇక్కట్లు పడుతున్నారు. చిన్నపాటి ప్రాజెక్టులు నీటిని అందించే పరిస్థితి లేక పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మరోవైపు నీటి కోసం గ్రామాల్లో రైతులు గొడవలకు దిగడం, సమస్యను పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం పరిపాటిగా మారుతోంది. మొదటి పంటపై కాలం కనికరించక.. రెండో పంటపైనే రైతులు ఆశలు పెంచుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితిలో నీరు అందక పంట ఎండుముఖం పడుతుం డటంతో కన్నీరు పెట్టుకుంటున్నారు. బోథ్, బజార్‌హత్నూర్, సిరికొండ మండలంలో నిర్మించిన ప్రాజెక్టుల నీరు అందని దయనీయ పరిస్థితి నెలకొంది. సిరికొండ మండలంలో నిర్మించిన చిక్‌మాన్ ప్రాజెక్ట్‌ను 3 వేల ఎకరాలకు సాగు నీరు అందించే లక్ష్యంగా 2007లో నిర్మించారు. సరైన తూములు లేకపోవడం, నీరంతా వృథాగా పోతుండటంతో ఆయకట్టు రైతుల పొలాలకు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలువల పరిస్థితి అధ్వానంగా మారింది. సిరికొండ మండలంలో 15 వేల ఎకరాలు ఉండగా, ప్రతి రైతు పొలానికి సాగు నీరు అందించే సామర్థ్యం చిక్‌మాన్ జలాశయానికి ఉంది. పాలకులు, అధికారులు దృష్టి సారించి ఆయకట్టును పెంచేలా చర్యలు చేపడితే ఈ మండలంతో పాటు చుట్టు పక్కల మండలాల రైతులకు ఎంతో మేలు జరిగే ఆస్కారముంటుంది. ఉన్న కొద్ది పాటి విస్తీర్ణంలో సాగవుతున్న పొలాలకు నీరు అందక ఎండిపోతున్నాయి. వాగుల్లో గుంతలు చేసి పొలాలకు నీరు అందిస్తున్నారు. బజార్‌హత్నూర్ మండలం దేగామ ప్రాజెక్ట్ పరిస్థితి అధ్వానంగా మారింది. సరైన కాలువలు, తూములు లేక నీరంతా వృథాగా పోతోంది. చివరికి ఖరీఫ్ కాలంలో రైతుల పొలాలకు నీరు అందడం లేదు. కాలువల్లో చేరిన పూడిక తీసేందుకు రైతులు ఏటా అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుంది. అనుకున్న సాగు కంటే మూడింతలు తక్కువ విస్తీర్ణంలోనే ఈ నీటితో పంటలు సాగు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తే బజార్‌హత్నూర్ మండలంలోని 70 శాతం గ్రామాలతో పాటు ఇచ్చోడ మండలంలోని కొన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో నీరు అందుతుంది. ప్రస్తుతం కొన్ని గ్రామాల రైతులకు మాత్రమే నీరు అందడంతో ఆశించిన ఫలితం ఉండడం లేదు.

# ఇక ఆన్‌లైన్‌లో రోగుల వివరాలు



ఆదిలాబాద్ :రోగుల పేర్లను ఈ-హెచ్‌ఐఎంఎస్‌లో నమోదు చేస్తూ ప్రత్యేక ఐడీని సృష్టిస్తున్న సిబ్బంది వ్యాధి పీడితుల వివరాలన్నీ ఇక ప్రత్యేక యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఒకసారి ఆసుపత్రికి వచ్చిన బాధితుడి వివరాలన్నీ సేకరించి ఇందులో నిక్షిప్తం చేస్తారు. ఇలా చేయటం వల్ల ఆ తరువాత రోగి రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా వివరాలన్నీ అందుబాటులో ఉంటాయి. ఇది వరకు అతను ఏ జబ్బుకు గురయ్యాడు? ఎలాంటి చికిత్స అందించారు? తదితర వివరాలన్నీ అందులో స్పష్టంగా ఉండటంతో ప్రస్తుతం రోగికి ఎలాంటి చికిత్స అందించాలో నిర్ణయించి మెరుగైన వైద్యం అందించటానికి వీలుగా ప్రభుత్వం ఈ విధానానికి శ్రీకారం చుడుతోంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ విధానం అమలు చేయటానికి ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల అధికారులతో నిర్వహించిన జూమ్ సమావేశంలో ఈ-హెచ్‌ఐఎంఎస్ గురించి వివరించి పలు సూచనలు చేశారు. కొత్తగా ప్రవేశపెడుతున్న ఈ విధానంలో రోగికి సంబంధించిన సమస్త సమాచారం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటుంది. ఈ-హెచ్‌ఐఎంఎస్(ఈ-హెల్త్ మేనేజ్‌మెంట్ సిస్టం) అమలు చేయనున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగికి ఇది వరకైతే సిబ్బంది ప్రిస్క్రిప్షన్ చీటీపై పేరు, వయసు, చిరునామా రాసి సంబంధిత వైద్యుని వద్దకు వెళ్లటానికి సూచించేవారు. ప్రస్తుతం ఆసుపత్రికి వచ్చిన రోగి ఆధార్‌కార్డును విధిగా తీసుకురావాల్సి ఉంటుంది. అతని పూర్తి వివరాలను ఈ కొత్త విధానంలో ఈ-హెచ్‌ఐఎంఎస్ యాప్‌లో నమోదు చేస్తారు. అందులో సదరు రోగికి సంబంధించి ఐడీని క్రియేట్ చేస్తారు. అనంతరం ఆ ఐడీతో ఉన్న ప్రిస్క్రిప్షన్ తీసుకొని బాధితుడు వైద్యుని వద్దకు వెళితే అక్కడ అందుబాటులో ఉన్న అంతర్జాలంతో అనుసంధానించిన కంప్యూటర్‌లో వైద్యుడు వివరాలను తెలుసుకుంటాడు. వ్యాధి లక్షణాలు తెలుసుకొని అవసరమైన చికిత్సలు అందిస్తూ మందులను రాసిస్తారు. అవసరమైతే పరీక్షలు చేయించి ఫలితాలను, అతనికి అందించిన చికిత్సలు, మందుల వివరాలను ఆ యాప్‌లో నమోదు చేస్తారు. ఇలా చేసిన అనంతరం ఆ బాధితుడు మళ్లీ కొన్నాళ్లకు మరేదైనా జబ్బుకు గురై ఏ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా అతని వద్ద ఉన్న ఐడీ ద్వారా బాధితుని వివరాలను ఆ యాప్‌లో పరిశీలిస్తారు. గత చరిత్ర అంతా ఇది వరకే అందులో నిక్షిప్తమై ఉండటం వల్ల ప్రస్తుతం అతనికి ఎలాంటి చికిత్స అందించాలో వైద్యులు నిర్ధారిస్తారు. ఇలా చేయటం వల్ల దుష్పరిణామాలు తలెత్తకుండా మెరుగైన చికిత్స అందించటానికి వీలవుతుంది.

# తూకం.. తకరారు

## భారీగా తరుగు వస్తున్న బియ్యం



ఆసిఫాబాద్: నిరుపేదల ఆకలి తీర్చే రేషన్ బియ్యం అన్నిరకాలుగా పక్కదారి పట్టడం సర్వ సాధారణంగా మారింది. నిత్యం వందల క్వింటాళ్ల బియ్యం పొరుగు రాష్ట్రానికి రోడ్డు, రైలు మార్గంలో అక్రమంగా తరలుతుండగా, మరోవైపు డీలర్లకు వచ్చే బియ్యం గణనీయంగా తక్కువగా వస్తుండటం లబ్ధిదారులకు శరాఘాతంలా మారుతోంది. తూకం ప్రక్రియ ఎక్కడా సక్రమంగా అమలు కాకపోవడం వల్ల చివరికి ప్రజలే నష్టపోతున్నారు. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. అనేక చోట్ల లబ్ధిదారులకు వచ్చే బియ్యంలో కిలో, రెండు కిలోలు తక్కువగా వస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని ఎంఎల్‌ఎస్ (మండలస్థాయి నిల్వ) గోదాంలకు ఎఫ్‌సీఐ(ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) నుంచి బియ్యం వస్తాయి. వెంటనే తూకం వేసి తీసుకోవాలి. ఇక్కడి నుంచి రేషన్ డీలర్లకు బియ్యం వెళ్తాయి. మరోసారి తూకం వేసి తీసుకెళ్లాలి. ఈ రెండు సార్లు నిబంధనలకు అధికారులు నీళ్లు వదులుతున్నారు. లారీల నుంచి నేరుగా అలాగే డీలర్లకు పంపించడంతో 50 కిలోల ఒక్కో సంచికే నాలుగు కిలోల చొప్పున క్వింటాలుకు 8 కిలోల మేరకు తరుగు వస్తోంది. పౌర సరఫరాలశాఖ అధికారుల తనిఖీల్లో ఈ విషయం బయటపడినా, ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. గోనె సంచి సైతం అర కిలో వరకు ఉంటుంది. వాస్తవంగా డీలర్లకు నిర్ణీత బరువు కంటే అర కిలో బియ్యం ఎక్కువ రావాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా తక్కువగా బియ్యం రావడం పరిపాటిగా మారింది. నవంబరు 2022లో మంచిర్యాల పట్టణంలో ఓ డీలర్ దుకాణాన్ని పౌరసరఫరాలశాఖ అధికారులు తనిఖీ చేయగా, 50 కిలోల సంచికి బదులుగా అందులో 40 కిలోలుగా ఉన్నట్లుగా అధికారులు గుర్తించినా, ఎంఎల్‌ఎస్ పాయింట్ బాధ్యులపై ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలో డీలర్ లబ్ధిదారులకు ఇస్తున్న బియ్యంలో ప్రతీ ఒక్కరికి ఒకటి రెండు కిలోలు తక్కువ వచ్చిందని తూనికలు కొలతలశాఖ అధికారులు గత నెలలో గుర్తించారు. తూకం ప్రక్రియనే లేకపోవడంతో ఎంఎల్‌ఎస్ పాయింట్లలో హమాలీ ఛార్జీలకు రెక్కలు వస్తున్నాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న 24 ఎంఎల్‌ఎస్ పాయింట్లలో ఒక్క బస్తా దించి తూకం వేసినందుకు రూ.11 చొప్పున అంటే, రెండుసార్లు తూకం వేసినందుకు రూ.22 ఖర్చు చేస్తున్నారు. నాలుగు జిల్లాలో ఒక్కో నెలకు 1,30,25,770 కిలోల బియ్యం కేటాయిస్తుండగా, ఇందుకు రూ.28 కోట్ల వరకు హమాలీ ఖర్చులకే చెల్లిస్తున్నారు.

# కూడళ్లలో కనిపించని ట్రాఫిక్ నియంత్రణ



నిర్మల్: మారుతున్న కాలానికనుగుణంగా ప్రజల అవసరాలు ఎక్కువయ్యాయి. ఫలితంగా వాహన వినియోగమూ పెరిగింది. దీనికనుగుణంగా రహదారుల విస్తరణ పూర్తిస్థాయిలో జరగకపోవడంతో ప్రధాన పట్టణాల్లో ట్రాఫిక్ తిప్పలు నిత్యకృత్యంగా మారాయి. కొన్నిచోట్ల సిగ్నల్స్ ఏర్పాటుచేసినా.. నిర్వహణను మర్చిపోవడంతో అవి నిరుపయోగమయ్యాయి. ఫలితంగా పరిస్థితి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారింది. జిల్లాకేంద్రంలోని శివాజీచౌక్ 44, 61వ జాతీయరహదారుల జంక్షన్. దీనికితోడు నిర్మల్- రాయికల్ రోడ్డును కొత్త నేషనల్ హైవేగా ప్రకటించి విస్తరణ పనులు చేపడ్తున్నారు. అంటే.. ఇది మూడు జాతీయ రహదారులకు అడ్డా అన్నమాట. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. ట్రాఫిక్ నియంత్రణ కోసం చాలారోజుల కిందటే ఇక్కడ సిగ్నల్స్ ఏర్పాటుచేశారు. అయితే నిర్వహణలోపం కారణంగా ఇవి తరచూ మొరాయిస్తున్నాయి. దీంతో సిగ్నల్స్ వెలగక వాహనాల రాకపోకలు ఇష్టారీతిన సాగుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో స్థానిక వాహనాలూ పెద్దసంఖ్యలో ఉండటంతో కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు తప్పటం లేదు. ప్రాణాపాయం లాంటి ఘటనలు అరుదే అయినా.. గాయపడటం మాత్రం సర్వసాధారణం అన్నట్లుగా మారింది. పట్టణంలోని వివేక్‌చౌక్, జయశంకర్ సర్కిల్, మినీట్యాంక్‌బండ్, ఈద్‌గాం ప్రాంతంలోనూ ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నాయి. కానీ, చాలావరకు ఇవేవీ పనిచేయడం లేదు. నామ్‌కే వాస్తే అన్నట్లుగా ఇవి కేవలం చూడటానికే పనికొస్తున్నాయి తప్ప వాహనాల రాకపోకలను నియంత్రించడంలో విఫలమవుతున్నాయి. వివేక్‌చౌక్ ప్రాంతంలోని ట్రాఫిక్ సిగ్నల్స్‌లో ఓ బల్బు కిందకు వేలాడుతోందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పోనీ, ట్రాఫిక్ సిబ్బందిని అందుబాటులో ఉంచైనా పరిస్థితిని చక్కదిద్దుతున్నారా అంటే అదీ లేదు. సిగ్నల్స్ పనిచేయని కారణంగానే ఈ పరిస్థితి నెలకొందని కాదు. రహదారులు ఇరుకుగా మారడం, రోడ్డుపైకి వస్తున్న దుకాణాలు, చిరువ్యాపారాల నిర్వహణ కారణంగా వాహనదారులకు ఆటంకం ఏర్పడుతోంది. బస్టాండ్ ప్రాంతంలో కేవలం ఒక వాహనం మాత్రమే సాఫీగా వెళ్లగలిగే పరిస్థితి కనిపిస్తుంది. మిగతా అంతా ఇష్టారీతిన నిలిపిన వాహనాలు, చిరు వ్యాపారాలే కారణం. ఎప్పుడైనా ఏదైనా విమర్శలు వచ్చినా, ఫిర్యాదులొచ్చినా ఒకటి, రెండు రోజులు హడావిడి చేయడం, ఆ తర్వాత పరిస్థితిని మర్చిపోవడం సర్వసాధారణం. భైంసా పట్టణంలోని శివాజీచౌక్‌లో వారం రోజుల క్రితం ఓ ద్విచక్రవాహనదారుడు రోడ్డు దాటేందుకు ప్రయత్నిస్తుండగా లారీ ఢీకొట్టింది.

# నీటి సమస్య పరిష్కారానికి ప్రణాళిక



ఒంగోలు: తాగునీటి సమస్య ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. ప్రధానంగా పశ్చిమ ప్రకాశంలోని మండలాల్లో ఇప్పటికే సమస్య తీవ్రంగా ఉంది. ఇక్కడ నీటి వనరులు లేక రక్షిత పథకాలు సైతం అలంకారప్రాయంగా మారాయి. ఈ పరిస్థితుల్లో ఇబ్బందులు లేకుండా ఎలా గట్టెక్కుతామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. కి సంబంధించి ఈ ఏడాది కూడా జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఏయే ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉంది? అక్కడ ట్యాంకర్ల ద్వారా రోజూ ఎన్ని ట్రిప్పులు రవా ణా చేయాల్సి వస్తోంది తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. జూన్ నెలాఖరు వరకు ఆ ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ఇచ్చేందుకు ప్రభుత్వానికి నివేదించారు. జిల్లా వ్యాప్తంగా 19 మండలాల్లోని 266 గ్రామాలకు రూ.23.18 కోట్ల మేర నిధులు ఖర్చు చేయనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే పగటి ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఇప్పటికే పలు చోట్ల బోర్లు ఎండిపోయాయి. మరో నెలరోజులు గడిస్తే సమస్య మరింత తీవ్రం కానుంది. పశ్చిమంలోని అధిక శాతం గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా కొనసాగుతోంది. కొన్ని ఆవాస ప్రాంతాల్లోని పథకాలు నిరుపయోగంగా మారాయి. ప్రస్తుతం దర్శి, మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాల పరిధిలోని 11 మండలాలకు చెందిన 79 గ్రామాల్లో రోజుకు 750 ట్రిప్పుల చొప్పున సరఫరా జరుగుతోంది. సరాసరి ట్రిప్పునకు రూ.400 చొప్పున నిధులు ఖర్చు చేస్తున్నారు. వడగాలుల తీవ్రత పెరిగే కొద్దీ జిల్లా వ్యాప్తంగా వచ్చే నెలాఖరుకల్లా సమస్య మరింత తీవ్రతరం కానున్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల్లోని మండలాలకు కూడా ట్యాంకర్ల ద్వారా అందించేందుకు ప్రతిపాదించారు. జిల్లాలోని తాగునీటి చెరువులను ఈ నెలాఖరులోపు వంద శాతం నింపేలా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారు లు ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే ఎన్ఎస్పీ కాలువ కింద తాగునీటి అవసరాల నిమిత్తం నీరు విడుదల చేశారు. పశ్చిమ ప్రాంతాలకు చెందిన చెరువులకు మోటార్ల ద్వారా పంపింగ్ చేస్తున్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం 137 చెరువులు ఉండగా.. అందులో ప్రస్తుతం సగం మేర నీటి నిల్వలు ఉన్నాయి. కృష్ణా పశ్చిమ డెల్టా కింద 5, గుండ్లకమ్మ ప్రాజెక్టు కింద మరో 34 చెరువులు ఉన్నాయి. తూర్పు ప్రకాశంలోని చెరువులను కూడా నింపేందుకు చర్యలు చేపడుతున్నారు. అందుకయ్యే ఖర్చును గ్రామ పంచాయతీ నిధుల నుంచి ఖర్చు చేయనున్నారు. వాటిని పూర్తిగా నింపడం ద్వారా మరో మూడు నెలలపాటు తాగునీటి సమస్యను అధిగమించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

# వేదనలో శనగ రైతు-కొనుగోలు చేయని ప్రభుత్వం



ఇబ్రహీంపట్నం గ్రామీణం: ఆరుగాలం శ్రమించినా ఆశించిన దిగుబడి రాని నేపథ్యంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రం కోసం ఎదురుచూస్తున్న శనగ రైతులకు నిరాశే ఎదురవుతోంది. పెట్టిన పెట్టుబడులు రాబట్టుకోవ డానికి తప్పనిసరి పరిస్థితులలో ప్రైవేటు వ్యాపారులకు విక్రయించి నష్టపోతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో ఈ రబీ సీజన్‌లో 8,842 ఎకరాల్లో శనగ వేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు దిగుబడిపై ప్రభావం చూపాయి. పక్షం రోజుల నుంచి శనగ నూర్పిళ్లు ముమ్మరంగా జరుగుతు న్నా యి. ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించక పోవడంతో దళారులు క్వింటా రూ.4500లకు కొనుగోలు చేస్తున్నారు. ఇది ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే రూ.800 పైగా తక్కువ. సాగు వ్యయం ఎకరాకు అన్ని ఖర్చులు కలిపి రూ.25 వేల వరకు అయిందని, ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ.5335లు ఉండగా, దళారులకు విక్రయించి నష్టపోతున్నామని అన్నదాతలు వాపోతున్నారు. నిబంధనలతో నిరాశ: ప్రభుత్వ నిబంధనలు రైతులను నిరాశ పరుస్తున్నాయి. శనగ పంట సాగు చేసిన ప్రతి కర్షకుడు ఈకేవైసీ చేయించుకోవాలి. కాగా సాగుదారుల్లో ఎక్కువమంది కౌలుదారులే ఉన్నారు. వీరికి యజమానుల నుంచి కౌలు పత్రాలు రాలేదు. ఫలితంగా పంట నమోదు చేసుకోలేకపోయారు. దీనివల్ల కొనుగోలు కేంద్రాల్లో అమ్ముడంలో ఇబ్బందులు తప్పవని పేర్కొంటున్నారు. మరోవైపు పండిన గింజల్లో 18 కంటే తక్కువ తేమ శాతం ఉండాలి. ప్రభుత్వం కొనుగోలు చేసిన తర్వాత 15 నుంచి 20 రోజుల తర్వాతే బ్యాంకులోని రైతు ఖాతాల్లో నగదు జమ అవుతుంది. దళారులు కొనుగోలు చేసిన వెంటనే నగదు చెల్లిస్తున్నారు. శనగ నిల్వకు అవసరమైన గిడ్డంగులు, వసతులు అందరికీ అందుబాటులో లేవు. దీనికితోడు ఆర్థిక ఇబ్బందులతో హోలికలు అయినకాడికి విక్రయించేందుకు సిద్ధపడుతున్నారు. తక్షణం కొనుగోలు ప్రారంభించాలి: ఇప్పటికే పంట చేతికి వచ్చింది. అలస్యమైతే తక్కువ ధరకే వ్యాపారులకు అమ్మాల్సి వస్తుంది. దిగుబడి తగ్గి సాగు ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనలు సడలించి కొనాలని అన్నదాతలు కోరుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సరిపోవడం లేదని, కనీసం క్వింటాకు రూ.7 వేలు వరకు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై న్యూస్‌టుడే మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరు మల్లికను వివరణ కోరింది. స్పందించిన ఆమె మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని, అంతవరకు రైతులు ప్రైవేటు వ్యక్తులకు విక్రయించి నష్టపోవద్దని కోరారు.

# ఆసుపత్రిలో 'మద్యం' పంచాయితీ



చీరాల :గులకు వైద్యసేవలు అందించే సర్కారు ఆసుపత్రుల్లో కొందరు సిబ్బంది చేసే పనుల వల్ల చెడ్డపేరు రాకతప్పటం లేదు. ఇందుకు ఉదాహరణ చీరాల ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఘటన. వైద్యశాల ప్రాంగణంలో రోగులకు భోజనం తయారుచేసే గదిని అక్కడ పనిచేసే కొందరు వైద్యసిబ్బంది బార్‌గా మార్చుకున్నారు. ఈ విషయాన్ని గట్టిగా నిలదీసిన డైట్ కాంట్రాక్టరుకు.. వైద్యసిబ్బంది మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో పరస్పరం దాడులకు దిగారు. ప్రస్తుతం ఈ విషయం వైద్యశాల అధికారి వద్ద పంచాయితీ జరుగుతోంది. ఆసుపత్రిలో కొన్నేళ్లుగా వైద్యసిబ్బంది నివసించే భవనాలు శిథిలావస్థకు చేరాయి. ఇందులో ఒక భవనంలోని ఓ గదిలో రోగులకు భోజనం, అల్పాహారం రోజూ తయారు చేస్తుంటారు. ఈక్రమంలో ఈ గదిలో ఆసుపత్రికి చెందిన కొందరు ఎంఎన్‌వో, థియేటర్ అసిస్టెంట్, మరికొందరు వైద్యసిబ్బంది మద్యం సేవిస్తున్నారు. గతంలోనూ పలుమార్లు ఇక్కడే మద్యం తాగేవారని తెలుసుకున్న డైట్ కాంట్రాక్టర్ అక్కడికి చేరుకున్నారు. మద్యం సేవిస్తున్న వారిని చూసి సహనం కోల్పోయి, కర్రతో దాడిచేశారు. దీంతో వీరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. అనంతరం వైద్య సిబ్బందిలో ఒకరైన చినగంజాంకు చెందిన ఓ యువకుడు వాళ్ల ఊరు నుంచి కొంతమందిని తీసుకొచ్చి, ఆ గుత్తేదారుడిపై తిరిగి దాడిచేయించారు. దీంతో ఇరువర్గాల వారు ఒకటో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. జరిగిన ఘటనపై ఇద్దరి వద్ద నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఇది ఆసుపత్రి వైద్యసిబ్బందికి సంబంధించిన విషయం కావటంతో వైద్యశాల అధికారి ఇద్దరికీ నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నారు.వీరిలో కొందరు విధుల్లోనూ మద్యం తాగి ఉంటారని, నిర్లక్ష్యంగా ఉంటూ సిబ్బందితో వాదనకు దిగుతారని తెలుస్తోంది. వీరితోపాటు మరికొంత మంది సిబ్బంది, యువకులూ ఆసుపత్రి ప్రాంగణంలోనే మద్యం సేవిస్తున్నారు. కొన్ని చోట్ల మద్యం సీసాలు దర్శన మిస్తున్నాయి. ఇటువంటి వారు చేసే పనుల వల్ల వైద్యశాలకు చెడ్డపేరు వస్తోందని కొందరు సిబ్బంది బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు.

# అన్నదాతకు అరటి అండ

తాళ్లపూడి:గత వరదల సమయంలో తీవ్రంగా నష్టపోయిన అరటి రైతుకు ఇప్పుడు లాభాల పంట పండుతోంది. వ్యాపారులు పోటీపడి కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు సైతం ఎగుమతి చేస్తున్నారు. రైతులకు ముందుగా చెల్లించి తోటలు కొనుగోలు చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 13,800 హెక్టార్లల్లో అరటి సాగవుతోంది. పచ్చ, కూర, కర్పూర, చక్కరకేళి తదితర రకాలను సాగు చేస్తున్నారు. పచ్చఅరటి 600 హెక్టార్లలో సాగు చేస్తున్నారు. ఈ రకం తాళ్లపూడి, కొవ్వూరు, కడియం, నల్లజర్ల తదితర తదితర ప్రాంతాల్లో ఉంది. పచ్చఅరటికి టిష్యుకల్చర్ మొక్కలను నాటడంతో గెల సుమారు 20 నుంచి 25కిలోల బరువు ఉంటుంది. ఎకరానికి 20 నుంచి 30 టన్నుల దిగుబడి వస్తోంది. ప్రస్తుతం టన్ను రూ.24వేలుకు కొనుగోలు చేస్తున్నారు. గతంలోనూ ఈ ధర లేదని, ఈ ధర రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి మరో 20 రోజుల వరకు ఉంటుందని వ్యాపారులు భావించి రైట్కతులకు ముందస్తు చెల్లింపులు చేస్తున్నారు. కొవిడ్ తర్వాత ఇతర రాష్టాలకు ఎగుమతి లేక ధర పడిపోయింది. దీంతో పంట చేల్లోనే గెలలు మగ్గిపోయ్యాయి. కిందటేడాది ఓ సమయంలో టన్ను రూ.15వేలు ధర పలికినా మళ్లీ రూ.10వేలకు పడిపోయింది. హెచ్చుతగ్గుల మధ్య టన్ను రూ.15వేలు మించలేదు. ఈ సారి టన్ను రూ.24వేలుకు చేరింది. పచ్చ అరటిని హైదరాబాద్, నిజామాబాద్, బిహార్, మహారాష్ట్ర, ఒడిశా, ముంబయి,రాయపూర్, బెంగళూరు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు.అంతటా పంట దిగుబడి తగ్గడంతో ఈ ధర ఉందని వ్యాపారులు, రైతులు చెబుతున్నారు. ఏటా ఈదురుగాలులు, భారీవర్షాలకు అరటి పంటకు తీవ్రమైన నష్టం జరుగుతోంది. పక్వానికి వచ్చిన అరటిగెలలను కోసి లారీలో లోడు చేసేవారు. దూరప్రాంతాలకు వెళ్లేసరికి నుజ్జునుజ్జు



అయ్యేవి. గిట్టుబాటు ధర వచ్చేవరకు నిల్వ చేయడంతో పాడైపోయేవి. గెలలపై మచ్చలు రావడంతో ధర తగ్గేది. వీటి నుంచి బయటపడేలా నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. మచ్చలు రాకుండా అరటిగెలకు పాలిథిన్ కవర్లు చుడుతున్నారు. డ్రమ్ములో నీళ్లు పోసి షాంపూ కలుపుతున్నారు. అందులో గెలలను శుభ్రం చేస్తున్నారు. ట్రేలలో తరలిస్తుండటంతో తొందరగా దెబ్బ తినట్లేదు. ఎంపిక చేసుకోవాలి. టిష్యుకల్చర్ మొక్కలను నాటితే మంచిది. మొక్కల రాయితీ ఉంది. హెక్టారుకు రూ.30వేలు రాయితీ ఉంది. తెగుళ్లు రాకుండా సూక్ష్మపోషకా లు, పొటాష్‌ను వినియోగించాలి. యాజమాన్య పద్ధతులు పాటించాలి. డిమాండ్ ఉన్న సమయంలో పంట వచ్చేలా రైతులు సాగును చేపట్టాలి.

# దేవుడి పశువుల ఆకలి కేకలు

పెనుమూరు: భక్తులు మొక్కుబడిగా సమర్పించిన పశువులు నేడు ఆకలితో అలమటిస్తున్నాయి.జిల్లాలో ప్రసిద్ధి పొందిన ఆలయాల్లో కలిగిరికొండ శ్రీవెంకటేశ్వర ఆలయం ఒకటి. ఆలయానికి పలువురు భక్తులు తరచూ మొక్కుబడిగా పశువులను సమర్పిస్తుంటారు. అలా ఇచ్చినవే సుమారు వెయ్యి వరకు ఉంటాయని అంచనా.భక్తులు సమర్పించిన పశువులు ఆహారంగా కొండపై ఉన్న గడ్డినే తీసుకుంటాయి. వర్షాకాలం, శీతాకాలంలో పచ్చగడ్డి అందుబాటులో ఉంటుంది. దీంతో అవి అడవి అంతా కలియ తిరుగుతూ గడ్డి తిని జీవిస్తాయి. లో ఎండుగడ్డిని ఆహారంగా తీసుకుంటాయి. తాగునీటి కోసం మాత్రం ఆలయ పరిసరాల్లోని తొట్టిల వద్దకు వస్తుంటాయి. అయితే ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు అడవికి నిప్పుపెట్టడంతో పూర్తిగా కాలిపోయింది. కలిగిరికొండ పూర్తిగా ఎక్కడ చూసినా కాలిన ప్రాంతమే దర్శనమిస్తోంది. దీంతో పశువులకు కనీసం ఎండు గడ్డి దొరకని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా దేవునికి భక్తులు కానుకగా ఇచ్చినవి ఆకలితో అలమటి స్తున్నాయి. ఈ




విషయా న్ని గుర్తించిన ఆలయ నిర్వాహకులు పశువులకు బదులు వాటిని అమ్మి వచ్చిన నగదును స్వామికి సమర్పించాలని భక్తులకు సూచి స్తున్నా ప్రతి ఏడాది దూడలు, పశువులను కానుకలుగా ఇస్తూనే ఉన్నారు. గతంలో లో ఆహారం అందక మృతి చెందిన దూడలు, ఆవులు ఉన్నాయి. దాతలు మందుకు వచ్చి ఆదుకోవాలని ఆలయ నిర్వాహకులు విన్నవిస్తున్నారు.

# ఒకడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కు



పెద్దపంజాణి: ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పథకం రెండో దశ నిర్మాణ పనులు ఒక అడుగు ముందుకు..రెండడుగులు వెనక్కు అన్నట్లు తయారైంది. దశల వారీగా పాఠశాలల్లో పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన నిర్మాణ పనులకు నిధుల లేమి సమస్యగా మారింది. నిర్మాణ పనులు చేపట్టిన పాఠశాల కమిటీ సభ్యులకు సకాలంలో బిల్లులు అందక పనులు నత్తనడకన సాగుతున్నాయి. పలు చోట్ల నిర్మాణ పనులు పునాది దశలోనే ఆగిపోయాయి. చేతి నుంచి డబ్బు ఖర్చు చేయలేమని కమిటీ సభ్యులు నిర్మాణాలు ఆపేశారు. నిర్మాణ పనులకు వచ్చిన సిమెంటును గృహ నిర్మాణశాఖకు బదలాయింపు చేశారు. ప్రారంభించిన నిర్మాణ కమిటీ సభ్యులు అయోమయంలో పడ్డారు. పలమనేరు నియోజకవర్గ పరిధిలో 281 పాఠశాలల్లో 376 అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు రూ.కోట్లలో బిల్లుల చెల్లింపు జరగాల్సి ఉంది. చిత్రంలోని భవన నిర్మాణాలు పెద్దపంజాణి మండలం శంకర్రాయలపేట జడ్పీఉన్నత పాఠశాలలోవి. ఇక్కడ 280 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు సరిపడ గదులు లేకపోవడంతో 4 అదనపు గదులు మంజూరయ్యాయి. నిర్మాణ పనులు ప్రారంభించిన కమిటీ యాజమాన్యానికి ప్రభుత్వం రూ.25 లక్షలు నిధులు మంజూరు చేసింది. నిర్మాణాలు పూర్తి చేయాలంటే మరో రూ.25 లక్షలు కావాలి. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగాయి. తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. చిత్రంలో చెట్ల కింద చదువులు సాగిస్తున్న విద్యార్థులది బైరెడ్డిపల్లె మండలం మూలతిమ్మేపల్లె జడ్పీఉన్నత పాఠశాల. ఇది విలీన పాఠశాల. ఇక్కడ 3 నుంచి 8వ తరగతి వరకూ 193 మంది విద్యార్థులు చదువుతున్నారు. 8 తరగతులకు 3 గదులే ఉన్నాయి. నాడు-నేడు రెండో దశలో 8 అదనపు తరగతి గదులు మంజూరైనా నిర్మాణ పనులు పూర్తికాక పోవడంతో చెట్ల కింద చదువులు తప్పడం లేదు. ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో చెట్ల కింద చదువులు ఇబ్బందికరంగా మారింది. విధిలేని పరిస్థితిలో ఉపాధ్యాయులు తరుల నీడలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. పాఠశాలల్లో నాడు-నేడు పథకం రెండో దశలో చేపట్టిన నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి నిధులు అందాలి. నిధుల కొరతతో పనులు ఆగాయి. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వం నుంచి నిధులు రాగానే నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.

# సంరక్షణలో నిర్లక్ష్యం.. తగలబడుతున్న అరణ్యం



కదిరి, : జాతీయ సంపద అయిన అటవీ సంరక్షణలో అధికారుల్లో చిత్తశుద్ధి లోపిస్తోంది. నిరంతర పర్యవేక్షణ, స్వచ్ఛంద కార్యకర్తలు, ఫైర్‌వాచర్లు, అడవులకు నిప్పు పెట్టకూడదనే చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నా ఫలితంలేదు. ఆయా చర్యల్లో నిర్లక్ష్యం ఫలితంగా అటవీ విస్తీర్ణత తగ్గుతోందనే విమర్శలున్నాయి. ఏటా మానవ తప్పిదాలతో కి మొదలకు ముందే అడవులు కాలిపోతున్నాయి. ఓవైపు అడవుల అభివృద్ధికి మొక్కలు నాటి సంరక్షణకు ఏటా రూ.కోట్లు ఖర్చు పెడుతున్నారు. మరోవైపు ఆకతాయిల, పొలంగట్లు కాల్చటంతో నిప్పుపడి సహజంగా పెరిగే వృక్షాలూ కాలుతున్నాయి. ఏటా మొదలైదంటే చాలు అగ్నికీలలకు పచ్చనివృక్షాలు ఆహుతి అవుతున్నాయి. పచ్చదనం పరుచుకుని దట్టంగా విస్తరించాల్సిన అడవులు, బూడిదగా మారి బోడిగుట్టలుగా దర్శనమిస్తున్నాయి. దీనంతటికీ సంబంధిత అధికారుల అలసత్వం, విధులపై నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతో కళ్లముందే అటవీ సంపద బుగ్గిపాలవుతోంది. అడవులకు నిప్పు ఆకతాయిల వల్ల కొంతైతే.. పశువుల కాపరులు, పొలం గట్లపై కలుపుమొక్కల నివారణ కారణవుతోంది. అటవీ అధికారులు జాగ్రత్తలు పాటిస్తున్నామంటున్నా క్షేత్రస్థాయిలో కనిపించటంలేదు. అరుదైన వృక్షజాతులు, ఔషధ మొక్కలు కాలి బూడిదవుతున్నాయి. అడవులకు నిప్పుతో సమీపంలోని రైతుల పండ్లతోటలు కాలుతున్నాయి. అధికారుల్లో నిర్లక్ష్యం ఆవహించిందనటానికి సంఘటనలు చోటుచేసుకున్న ప్రాంతాల్లో ఎక్కడా చర్యలు కనిపించకపోవటమే నిదర్శనం. ఇప్పటికే బుక్కపట్నం రేంజ్‌లో అడవి 44వేల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో ఉంది. ఇప్పటికే చెంద్రాయనిపల్లి, బుచ్చయ్యగారిపల్లి, కొత్తకోట, జానకంపల్లి, బుక్కపట్నం ప్రాంతాల్లో నిప్పుపడి అడవి కాలి బూడిదైంది. కదిరి రేంజ్‌లో ఉన్న 50 వేల హెక్టార్ల పైచిలుకు అడవీప్రాంతంలో నిగ్గిడి, బత్రేపల్లి, ఈశ్వరమల తదితర ప్రాంతాల్లో అగ్నికీలలకు ఆహుతైంది. ఇలా ఇప్పటికే చాలా ప్రాంతాల్లో సగానికి పైగా అటవీ ప్రాంతంలోని పచ్చదనం కాలిపోవటంతో బోడిగుట్టలుగా మారుతున్నాయి. శ్రీసత్యసాయి జిల్లాలో 33 శాతం ఉండాల్సిన అటవీ విస్తీర్ణం కేవలం 13.95 శాతమే ఉంది. అటవీ విస్తరణకు ఏటా వర్షా కాలంలో మొక్కలు నాటడం, లో అగ్నికి ఆహుతి కావటం పరిపాటిగా మారింది. దీంతో పచ్చదనం హరించిపోతోంది. మొక్కల పెంపకటంతో పాటు నాటిమొక్కలు, సహజ అడవులను కాపాడుకోవటానికి పలు రకాల కార్యక్రమాలను చేపడుతున్నారు. అడవి అగ్నికి గురికాకుండా టీపీటీలు, కందకాలు తవ్వకంతోపాటు కాలిబాటలను 2017-19 వరకు చేపట్టారు. తర్వాత అలాంటి చర్యలు లేవు. అటవీ అధికారులతో పాటు అడవికి నిప్పు పెట్టకుండా పర్యవేక్షణకు ఫైర్‌వాచర్లు, 92 గ్రామాల్లో 2700 మంది వాలంటీర్లు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అయినా అడవులు తగలబడుతూనే ఉన్నాయి. పెరగాల్సిన పచ్చదనం కాలిబూడిదవుతోంది. జిల్లా అంతటా అడవుల్లో ఎక్కడా నిప్పునకు గురవకుండా చర్యలు తీసుకుంటున్నాం. అయినా ఆకతాయిలతో అగ్నికి అడవులు కాలుతున్నాయి.

# పొలాలపై ఏనుగుల దాడులు

వేకువజామున పుల్లావాండ్లపల్లి, కొండకిందపల్లి, నడింపల్లి గ్రామాల వద్ద పంట పొలాలపై ఏనుగుల గుంపు వరి, అరటి, టమోటా, రాగి, జొన్న తదితర పంటలను తొక్కి బీభత్సం సృష్టించాయి. చీకటి పడగానే గ్రామాల సమీపానికి చేరి పెద్దగా ఘీంకరిస్తూ ప్రజలను హడలెత్తిస్తున్నాయి. పదిపుట్లబైలు రిజర్వాయరులో నీరు పుష్కలంగా ఉండటంతో రాత్రి కాగానే అందులో సేదదీరుతున్నాయి. రెండ్రోజులుగా 11 మంది రైతులకు చెందిన సుమారు ఐదు ఎకరాల్లో వివిధ పంటలను నాశనం చేశాయి. అటవీశాఖ అధికారులు బాణసంచా కాల్చి బెదిరిస్తున్నా దిశ మార్చుకుని మరో వైపున పొలాల్లోకి చొరబడుతున్నాయి. పంటకు నష్టం జరిగితే ప్రభుత్వం ద్వారా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని, తెల్లటి దుస్తులు ధరించి రాత్రి పూట పొలాలకు వెళ్లరాదంటూ పదిపుట్లబైలు బీట్ అధికారి షాజహాన్ రైతుల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఏనుగుల గుంపు అడవిలోనే ఉండే అవకాశం ఉందని, పశువులకాపర్లు ఎవరూ అటు వైపు వెళ్లరాదని హెచ్చరిస్తున్నారు. ఎన్నో అవస్థలు పడి ఒకటిన్నర ఎకరాల్లో వరి సాగు చేశాం. నారు దశ నుంచి కలుపుతీసే వరకు కష్టాలు పడ్డాం. రూ.వేలు ఖర్చు పెట్టి ఎరువులు వేశాం. పైరు చక్కగా పెరుగుతుండటంతో దిగుబడిపై ఆశలు పెట్టుకున్నాం. రాత్రికి రాత్రి ఏనుగుల గుంపు పడటంతో పైరంతా నాశనం అయింది. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలి.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**